# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 203 | శనివారం 14–12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in


# కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధం..!

- తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి కర పరిణామాలు
- ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ విచారణకు గవర్నర్ అనుమతి
- కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ దాఖలు చేసేందుకు సిద్ధమైన ఏసీబీ
- ఈ రేసింగ్ నిర్వహణకు విదేశీ సంస్థతో కేసీఆర్ ప్రభుత్వ ఒప్పందం
- నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపులు జరిగాయని విచారణ
- కేటీఆర్ సూచనలతోనే చెల్లింపులు చేసినట్లు అధికారులు వెల్లడి
- న్యాయ నిపుణులతో చర్చల అనంతరం కేటీఆర్ విచారణకు గవర్నర్ ఆమోదం
- నిబంధనలు పాటించలేదని తెలితే కేటీఆర్‌ను అరెస్ట్ చేసే అవకాశం



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు గవర్నర్ ఆమోదం లభించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల కిందటే రాష్ట్ర ప్రభుత్వం దగ్గరికి ఫైల్ అందినట్లు సమాచారం. గవర్నర్ నుంచి ఆమోదం రావడంతో ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములాఈ కార్ రేసు నిర్వహణలో ఉల్లంఘనలు జరిగాయని కేటీఆర్ మీద ఆరోపణలు ఉన్నాయి. నిర్వహణ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో ఒప్పందానికి ముందు నిధులు చెల్లించినట్లు తెలుస్తోంది. ఇది నిబంధనలకు విరుద్ధమని విచారణ చేపట్టాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. హెచ్ఎండీఏ అనుమతి లేకుండా ఈ కారు సంస్థకు రూ. 46 కోట్లు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించారు. దీంతో కేటీఆర్, అప్పటి పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి అనుమతి ఇవ్వాలని ఏసీబీ ప్రభుత్వానికి గత నెలలోనే లేఖ రాసింది. న్యాయ సలహా తీసుకున్న తర్వాతే గవర్నర్ అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఫార్ములాఈ కారు రేస్‌పై ఇప్పటికే పురపాలక శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్‌ను నోటీసులు పంపించారు. అలాగే చీఫ్ ఇంజనీర్‌ను కూడా ఏసీబీ విచారించింది. ఇప్పుడు మళ్లీ గవర్నర్ ఆమోదంతో కేసు మరో మలుపు తిరగబోతోంది. ఇదిలా ఉండగా.. భారత్‌లో మొదటిసారిగా ఫార్ములా ఈ రేసింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరాన ఫార్ములా ఈకార్ రేస్ 2023 ఫిబ్రవరి 11న జరిగింది.

# ప్రాణం పోయింది అయినా కేసు పెట్టొద్దా?

- అల్లు అర్జున్ అరెస్ట్ పై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ఓ మహిళ చనిపోయింది ఆమె కొడుకు ప్రాణాలతో పోరాడుతున్నాడు
- ప్రాణం పోయినా కేసు పెట్టొద్దా..? ఘటనపై క్రిమినల్ కేసు నమోదైంది
- సినిమా హీరోది వ్యాపారం.. డబ్బులు పెట్టాడు.. వసూలు చేసుకున్నాడు
- ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు,ఢిల్లీ :**

ఢిల్లీలో ఆజ్ తక్ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ అరెస్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలో సల్మాన్ ఖాన్ సంజయ్ దత్‌లు ఎందుకు రెస్ట్ అయ్యారని, దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉంది దానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అల్లు అర్జున్ అరెస్టు చేసామంటున్నారు.. అక్కడ మహిళ చనిపోయింది, ఆమె కొడుకు ఇంకా జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నాడని, ఘటనపై క్రిమినల్ కేసు బుక్ అయిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పది రోజుల తర్వాత పోలీసులు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారని, జనం ప్రాణం పోయింది అయినా కేసు పెట్టొద్దా అని ఆయన ప్రశ్నించారు. ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదని, కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండకపోయేదన్నారు. కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులుపి హడావిడి చేశారని, దాంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు కంట్రోల్ కాలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాకుండా..'అందుకే అల్లు అర్జున్‌ను ఈ కేసులో ఏ11 గా పోలీసులు

మిగతా 2లో



# జైలులోనే అల్లు అర్జున్..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

నటుడు అల్లు అర్జున్ కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ శుక్రవారం రాత్రి జైలులోనే ఉన్నారు. ఈ రోజు ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. జైలు అధికారులు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. బెయిల్ ఉత్తర్వుల కాపీ చంచల్‌గూడ జైలు అధికారులకు ఆలస్యంగా చేరడం వల్లే అల్లు అర్జున్ విడుదలపై అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ జైలులోని మంజీరా బ్యారక్‌లో ఉన్నారు. ఆయన కోసం జైలు సిబ్బంది ఏర్పాట్లు చేశారు. అంతకు ముందు అల్లు అర్జున్ విడుదల కోసం న్యాయవాదులు పూచీకత్తు బాండ్లు తీసుకుని జైలుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు. అయితే ఈ ప్రక్రియ కొన్ని గంటల పాటు కొనసాగింది. ఇక విడుదల ప్రక్రియలో జాప్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన అల్లు అరవింద్.. చంచల్‌గూడ జైలు నుంచి ఆయన నివాసానికి వెళ్లిపోయారు. జైలు వద్దకు భారీగా చేరుకున్న అభిమానులు బన్నీ శుక్రవారం రాత్రి విడుదల అవుతారని ఆత్రుతగా ఎదురుచూశారు.


# 2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

- గ్రీన్ పవర్ ఉత్పత్తికి ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం
- ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది : డిప్యూటీ సీఎం భట్టి



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యమని, గ్రీన్ పవర్ ఉత్పత్తికి ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాంమన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 2030 నాటికి 20 గిగా వాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. పునరుత్పత్తి (గ్రీన్ పవర్) విద్యుత్ రంగం దిశగా రాష్ట్రం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిసెంబర్ 14 నుండి 20, 2024 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పొదుపు వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి విద్యుత్ అభివృద్ధి సంస్థ అధికారులు రూపొందించిన 2025 సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ పొదుపు క్యాలెండర్ను శుక్రవారం ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2030 నాటికి 20గ్రీన్ పవర్ పునరుత్పత్తి విద్యుత్ , 2035 నాటికి 40గ్రీన్ పవర్ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తుందని వెల్లడించారు. విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థత సాధన కు అన్ని రంగాల్లో టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. గత ఏడాదికాలంగా చేపట్టిన కార్యక్రమాలను వి.సి. ఎం.డి. వావిల్ల అనిల డిప్యూటీ సీఎంకు వివరించారు. విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థతకు, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ తో కలిసి వివిధ కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.



# మెదక్‌లో 800 క్వింటాళ్ల గంజాయి పట్టివేత

- మెదక్ లో ఆర్‌టీఏ చెక్‌పోస్ట్ వద్ద 800 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్న పోలీసులు
- ముంబైకి భారీ ఎత్తున గంజాయి తరలిస్తుండగా పట్టివేత
- లారీని వెంబడించి పట్టుకున్న పోలీసులు

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

మెదక్ జిల్లా మొగుడంపల్లి మండలం మాడిగిలోని ఆర్‌టీఏ చెక్‌పోస్ట్ వద్ద 800 క్వింటాళ్ల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబైకి భారీ ఎత్తున గంజాయి తరలిస్తుండగా, పూణె , గోవా రాష్ట్రాల డిఆర్ఐ స్పెషల్ ఫోర్స్ అధికారులు లారీని వెంబడించి పట్టుకున్నారు. తమను పోలీసులు వెంబడిస్తున్నట్లు గమనించిన లారీ డ్రైవర్ చాకచక్యంగా చెక్‌పోస్ట్ వద్ద లారీ ఆపి, కాగితాలు చూపించిన తర్వాత అక్కడి నుంచి

మిగతా 2లో

# మోహన్ బాబుకు షాక్..



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

టాలీవుడ్ నటుడు మోహన్‌బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు ఎలాంటి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా.. ఇటీవల జల్‌పల్లిలోని ఆయన నివాసం వద్ద జరిగిన ఘటనపై పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారు. మీడియా ప్రతినిధిపై దాడి చేశారంటూ ఆయనపై హత్యాయత్నం కేసు నమోదైన సంగతి తెలిసిందే.ఈ ఘటనపై మోహన్‌బాబు మీడియాను క్షమాపణలు కోరారు. తాను చేసిన పనికి ఎంతో బాధపడుతున్నానని ఆడియో సందేశం కూడా విడుదల చేశారు. నా ఇంట్లోకి గేట్లు బద్దలు

మిగతా 2లో



# దీనికి అసలు కారకులు రాష్ట్ర పాలకులే...!

- అల్లు అర్జున్ అరెస్ట్ పై స్పందించిన హరీష్ రావు
- అసలు బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..?
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు? : హరీష్ రావు

మిగతా 2లో

# సంవిధాన్ ....సంఘ్ బుక్ కాదు

- లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ..
- తొలి ప్రసంగంలోనే ఎన్డీయే కూటమిపై విమర్శలు..
- రాజ్యాంగం అంటే సంఘ్‌బుక్ కాదు.. సంవిధాన్: ప్రియాంక గాంధీ



**తెలంగాణ ముచ్చట్లు,ఢిల్లీ :**

భారత దేశంలో రాజ్యాంగం ఏర్పాటు చేసుకుని 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ కొనసాగుతుంది. ఇందులో విపక్షాల తరఫున వాయనాడు ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా చర్చను స్టార్ట్ చేశారు. తొలి ప్రసంగంలోనే అధికార ఎన్డీయేపై విమర్శలు చేశారు. ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం చాలా ప్రత్యేకమైందన్నారు. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాటాం చేశామని ఆమె తెలిపారు. అయితే, భారత స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం.. దాని నుంచి ఉద్భవించిందే రాజ్యాంగం అన్నారు. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు..డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మౌలానా ఆజాద్ లాంటి లాంటి వారు ఎంతో మంది ఎన్నో ఏళ్ల పాటు పోరాటం చేశారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.అయితే, ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే అవకాశం

మిగతా 2లో

# వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని నిరూపితమైంది
- అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం..
- శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలి
- అల్లు అర్జున్ అరెస్ట్‌పై కిషన్ రెడ్డి వ్యాఖ్య



మిగతా 2లో

# ప్రాణం పోయింది అయినా కేసు పెట్టొద్దా?

మొదటి పేజీ తరువాయి

పెట్టారు. అక్కడ మహిళ ప్రాణం పోయింది ఎవరు బాధ్యులు. నాకు చిన్నప్పటినుంచి అల్లు అర్జున్ తెలుసు, అతనికి నేను తెలుసు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత.. అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేత .. నాకు బంధువు.. అల్లు అర్జున్ భార్య మాకు బంధువు.. హోం శాఖ నా వద్ద ఉంది, ఈ కేసుకు సంబంధించినటువంటి రిపోర్ట్ నాకు తెలుసు.. చనిపోయిన మహిళ కొడుకు ఇంకా కోమాలో ఉన్నాడు.. సినిమా కోసం పైసలు పెట్టారు పైసలు సంపాదించారు.. వాళ్లు ప్రత్యేకంగా దేశం కోసం చేసింది ఏం లేదు.. నా ఫేవరెట్ హీరో కృష్ణ.. ఆయన ఇప్పుడు లేరు.. ఇప్పుడు నేనే స్టార్‌ను నాకే ఫాన్స్ ఉంటారు ఉండాలి కూడా' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని నిరూపితమైంది
- అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం..
- శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలన్న కిషన్ రెడ్డి
- అల్లు అర్జున్ అరెస్ట్‌పై కిషన్ రెడ్డి వ్యాఖ్య

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో సినీ తారలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా మరోసారి నిరూపితమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని, అసమంజసమైనదని విమర్శించారు.సంధ్య థియేటర్ ప్రీమియర్ షోకు సంబంధించి నిర్వాహకులు ముందుగానే అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని, కాబట్టి ఈ అరెస్ట్ ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందన్నారు. శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలని, కానీ దానిని పక్కన పెట్టి ఒకరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు.అల్లు అర్జున్ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని సినీ నటులను టార్గెట్ చేస్తున్నారనడానికి ఈ అరెస్ట్ నిదర్శనమన్నారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈ మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా, 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, హైకోర్టులో అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ వచ్చింది. ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించిన తర్వాత బెయిల్ వచ్చింది.



# మోహన్ బాబుకు షాక్..

కొట్టి రావడం న్యాయమేనా? అని మోహన్ బాబు ప్రశ్నించారు. ఈ ఘటన తర్వాత మోహన్ బాబు ఆస్పత్రిలో చేరారు. చికిత్స అనంతరం గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం ఆయనకు వారం రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు వెల్లడించారు.

టాలీవుడ్ నటుడు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై నమోదైన కేసులో ఎలాంటి దర్యాప్తు, అరెస్ట్ చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలంటూ పిటిషన్‌లో కోరారు. తాజాగా ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం అభ్యర్థనను తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను హైకోర్టు వచ్చే గురువారానికి వాయిదా వేసింది.



# దీనికి అసలు కారకులు రాష్ట్ర పాలకులే...!

- అల్లు అర్జున్ అరెస్ట్ పై స్పందించిన హరీష్ రావు
- అసలు బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..?
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు? : హరీష్ రావు

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..? ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు? అని ఆయన అన్నారు. సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులే అని హరీష్ రావు మండిపడ్డారు. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అని ఆయన అన్నారు. అంతేకాకుండా.. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్ ని ఎందుకు అరెస్టులు చేయరు? అని ఆయన ప్రశ్నించారు.

రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరు? అని హరీష్ రావు అన్నారు. అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలి. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని హరీష్ రావు అన్నారు.



# ఎర్రకోటను తమకు అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్..!

**తెలంగాణ ముచ్చట్లు,ఢిల్లీ :**

ఎర్రకోట ను భారత ప్రభుత్వం తమకు అప్పగించాలని మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్ర కోటను తమ పూర్వీకులు నిర్మించారని.. దానిని తమకు ఇచ్చేయాలని మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ ముని మనవడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. కాగా ఈ విషయమై రెండున్నరేళ్ల అనంతరం మళ్లీ కోర్టుకు వెళ్లారు.

మొదటి స్వాతంత్ర్య యుద్ధం తర్వాత మొఘలుల ఆస్తులు, కట్టడాలను(ఎర్రకోట) బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని..దాంతో దేశం విడిచి వెళ్లిపోయిన అప్పటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ 1862 నవంబరు 11న మృతి చెందారని ఆమె పేర్కొన్నారు. వారు నిర్మించిన ఎర్రకోటను భారత ప్రభుత్వం ఆక్రమించుకుందన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ప్రభుత్వం అప్పగించడానికి సిద్ధంగా లేకపోతే.. తమకు తగిన పరిహారం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. కాగా దానిపై విచారణ జరిపిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ఆమె చేసిన అప్పీల్‌ను తోసిపుచ్చింది. బ్రిటిషు వారు స్వాధీనం చేసుకున్న 150 ఏళ్ల తర్వాత కోర్టును ఆశ్రయించడాన్ని బెంచ్ తప్పుబట్టింది. అప్పీల్ చేసుకోవడంలో జరిగిన విపరీత జాప్యం కారణంగా ఆమె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 2021లో దీనిపై అప్పీల్ దాఖలు చేశానని.. తన కుమార్తె మరణం వల్ల తాను తీవ్రంగా కుంగిపోవడంతో మళ్లీ కోర్టును ఆశ్రయించలేకపోయానని సుల్తానా బేగం న్యాయస్థానానికి తెలియజేశారు.



# తెలంగాణలోని ఈ రైలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వండి

**తెలంగాణ ముచ్చట్లు,ఢిల్లీ :**

కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేవలం కాజీపేట వాసుల కల మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమని, దాన్ని సాకారం చేయడంలో కేంద్రం ముందుకు రావాలని కోరారు.

రాష్ట్ర ఎంపీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని గుర్తుచేస్తూ ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని చెప్పారు.అలాగే, వికారాబాద్ కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని, తద్వారా ఇరు ప్రాంతాల మధ్య రావాణాకు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం రేవంత్ చెప్పారు. ఆ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూల వెనుకబడిన పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాలన్నీ సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు.

కల్వకుర్తిమాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరుకందుకూరుదేవరకొండచలకుర్తితిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాలడోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందని సీఎం రేవంత్ వివరించారు.ఈ మార్గంతో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ స్టేషన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సులభతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. డోర్నకల్‌మిర్యాలగూడ (పాపటపల్లిజాన్ పహాడ్), డోర్నకల్‌గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు.



# సంవిధాన్.... సంఘ్ బుక్ కాదు

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగం కల్పించిందని ప్రియాంక గాంధీ అన్నారు. ఇది దేశ ప్రజలను కాపాడే సురక్షా కవచంలా ఉండటంతో.. దాన్ని అధికార ఎన్డీయే ప్రభుత్వం బలహీనపర్చేందుకు ఎన్నో కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపర్చిందని విమర్శించింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ లాంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు మోడీ సర్కార్ యత్నిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ చూసిందని ఎద్దేవా చేసింది. అలా జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై ఇప్పుడు వెనక్కి తగ్గిందని ప్రియాంక గాంధీ దుయ్యబట్టారు.

ఇక, బీజేపీ గతం గురించే మాట్లాడుతుంది.. దేశ ప్రగతి కోసం ప్రస్తుతం ఏం చేస్తున్నారో చెప్పాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ డిమాండ్ చేసింది. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా అని ప్రశ్నించారు. నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగిస్తారేమో కానీ.. స్వతంత్ర్య పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరని ఆమె అన్నారు. ఇక, రాజ్యాంగం అంటే సంఘ్ (ఆర్ఎస్ఎస్) బుక్ కాదు.. సంవిధాన్ అని చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను గుర్తు చేశారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని చెప్పుకొచ్చింది.






# సర్వపాప హరణం.. మహాదీప దర్శనం

**తెలంగాణ ముచ్చట్లు, తమిళనాడు:**

తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న కార్తిక మహాదీపోత్సవాల్లో భాగంగా పదో రోజైన శుక్రవారం సాయంత్రం మహాదీపోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది.

వేకువజామున 4 గంటలకు ఆలయ ఆవరణలో అరుణాచలేశ్వరస్వామి గర్భాలయం ఎదుట ఉన్న ప్రదోష మండపంలో వేద పండితులు భరణి దీపం వెలిగించారు. తర్వాత అమ్మవారి సన్నిధి వద్ద పంచముఖ దీపం వెలిగించారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శేఖర్‌బాబు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహాదేవన్, ఏడీజీపీ దేవాశీర్వాదం, ఐజీ అస్రా గార్గ్, డీఐజీ దేవయాని, జిల్లా కలెక్టరు భాస్కరపాండియన్, జిల్లా ఎస్పీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు ఏడాదిలో ఒకసారి భక్తులకు దర్శనమిచ్చే అర్ధనారీశ్వరర్ ఆలయం నుంచి ఆడుతూ ఆలయం వెలుపల ఉన్న బంగారు ధ్వజస్తంభం వద్దకు వచ్చి భక్తులకు దర్శనమిచ్చారు.

ఆ సమయంలో ధ్వజస్తంభం వద్ద అఖండ దీపం వెలిగించి 2,668 అడుగుల ఎత్తైన మహాకొండపై మహాదీపం వెలిగించడానికి సంకేతమివ్వగా కొండపై సిద్ధంగా ఉన్న వేదపండితులు మహాదీపాన్ని వెలిగించారు. దీపాన్ని చూడగానే భక్తుల హరోం హర నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఉత్సవంలో సుమారు 40 లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. సుమారు 14వేల మంది పోలీసులు భద్రతా విధులు చేపట్టారు. గిరి ప్రదక్షిణ బాటలో ఎటుచూసినా అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. కొండపై మహాదీపం వెలిగించిన మరుక్షణం పట్టణంలోని అన్ని గృహాలు, దుకాణాలు, మండపాలలో దీపాలు వెలిగించారు. కొండపై వెలిగించిన మహాదీపం 11 రోజులు వెలుగుతుంటుంది. శుక్రవారం మహాదీపాన్ని దర్శించుకోని భక్తులు ఆ తర్వాత 11 రోజుల్లో ఎప్పుడైనా దర్శించుకోవచ్చు. మధ్యాహ్నం ఆలయంలో ఉన్న ఐయన్‌గుంటలో చంద్రశేఖరస్వామి తీర్థవారి కనులపండువగా జరిగింది.



# కులం పేరుతో రాజకీయాలపై నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు

**తెలంగాణ ముచ్చట్లు,ఢిల్లీ :**

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కులం పేరుతో ఎన్నికల్లో గెలిచే వారు తమ వర్గానికి ఏమీ చేయరని, పైగా.. తమ కుటుంబ సభ్యులనే ఎన్నికల్లో పోటీకి దింపేందుకు టిక్కెట్లు అడుగుతుంటారని వ్యాఖ్యానించారు. టైమ్స్ నెట్‌వర్క్ ఇండియా ఎకనామిక్ కాంక్లేవ్‌లో ఈ అంశంపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. "నేటి రాజకీయాల్లో సమస్య ఏంటంటే.. వెనుకబాటుతనం అనేది రాజకీయ ప్రయోజనంగా మారింది. అందుకే ప్రతిఒక్కరూ తాను వెనుకబాటుతో ఉన్నానని నిరూపించుకోవాలని చూస్తున్నారు. చేసిన పనిని చూపించడానికి లేనివారే.. కులం పేరుతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నారన్నారు.

"ఎవరైనా కులం పేరుతో ఎన్నికల్లో గెలిచి.. తన సామాజిక వర్గం సంక్షేమానికి కృషిచేశారా? ఒక్క ఉదాహరణ చెప్పండి. తీరా ఎన్నికయ్యాక వారు తమ భార్య, పిల్లలకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు అడుగుతుంటారు. రాజకీయ పార్టీలు పేద ప్రజలు, యువత, రైతులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేయాలి. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎన్నికల ప్రచారం సందర్భంలో నేనెప్పుడూ కులం గురించి ప్రస్తావించలేదు. రాజకీయాలు నా వృత్తి కాదు.. ఇది సామాజిక ఆర్థిక సంస్కరణలకు సాధనం. సామాజిక సేవ, బాగా పనిచేయడ ద్వారానే ప్రజల మనసుల్ని గెలుచుకోగలమనేది నా నమ్మకం. కుల రాజకీయాలను ఆశ్రయించకుండా నా విశ్వాసం మేరకు నడుచుకుంటాను తప్ప వాటి జోలికి వెళ్లను" అన్నారు.



# మెదక్‌లో 800 క్వింటాళ్ల గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

పరారయ్యాడు. లారీ వద్ద ఉన్న డిఆర్ఐ అధికారులు , చెక్‌పోస్ట్ సిబ్బంది చాలా సేపు వేచి చూశారు, కానీ డ్రైవర్ తిరిగి రాకపోవడంతో లారీని చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ లారీని తనిఖీ చేయగా, 800 క్వింటాళ్ల గంజాయి సంచులు లభించాయి. ముంబైలో ఈ గంజాయి ఎవరికి సరఫరా చేయాలనుకున్నారనే విషయాన్ని తెలుసుకునేందుకు అధికారులు విచారణ ప్రారంభించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# లోతట్టు ప్రాంతాలు.. జలమయం



**తెలంగాణ ముచ్చట్లు, తమిళనాడు:**

రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇళ్లలోకి వరద చేరడంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్ర అల్పపీడనం కారణంగా ముఖ్యంగా డెల్టా, దక్షిణ జిల్లాల్లో భారీవర్షం కురుస్తోంది. జలాశయాలు వేగంగా నిండుతున్నాయి. చెరువులు, నదుల్లో నీటి రాక ఎక్కువవుతుండటంతో తీరప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ అయ్యాయి. ప్రధాన పర్యాటక ప్రాంతాలైన కుట్రాలం, సురళి, కుంబకరై జలపాతాల్లో పర్యాటకులకు నిషేధం విధించారు. తెన్‌కాశి, వాల్పాపారై, తేని, దిండుక్కల్, మదురై, కడలూరు, పుదుక్కోట్టై, శివగంగై, రామనాథపురం, విరుదునగర్, కరూర్, సేలం, తూత్తుక్కుడి, విళుపురం, పుదుచ్చేరి, తంజావూరు, తిరునెల్వేలి, తిరుచ్చి జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అండమాన్‌లో మరో 48 గంటల్లో కొత్తగా మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ పరిశోధనకేంద్రం తెలిపింది. ఈ కారణంగా 16 నుంచి మళ్లీ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. దక్షిణ జిల్లాల్లో అతిభారీ వర్షాలకు అవకాశం ఉందని తెలిపింది.

24 గంటల్లో ఇలా..

తిరునెల్వేలి జిల్లాలోని ఊత్తు 54 సెం.మీ., అంబసముద్రం, తూత్తుక్కుడి జిల్లాలోని కోవిల్పట్టి తలా 37, మాంజోలై (తిరునెల్వేలి)32, ఆయిక్కుడి(తెన్‌కాశి), నాలుముక్కు (తిరునెల్వేలి), లాల్‌పేట్టై(కడలూరు) తలా 31, మణిముత్తారు(తిరునెల్వేలి) 30, పాళెయంకోట్టై (తిరునెల్వేలి), మణల్మేడు(మైలాడుతురై) తలా 26, శ్రీ ముష్ణం(కడలూరు) సెంగోట్టై(తెన్‌కాశి), రామనది జలాశయ ప్రాంతం(తెన్‌కాశి) కేఎమ్ కోయిల్ (కడలూరు), సేర్వలారు (తిరునెల్వేలి) తలా 23, మైలాడుతురై, పాపనాశం (తిరునెల్వేలి), రీళచెరువై (కడలూరు) తలా 22, ఆవడి (తిరువళ్లూరు), పెలాంతురై (కడలూరు), సెత్తియతోప్పు (కడలూరు), గుండారు జలాశయం (తెన్‌కాశి), తిరునెల్వేలి, జయంకొండం (అరియలూరు)లో తలా 20 సెం.మీ. వర్షం కురిసింది.

నీటిలో చిక్కుకున్న బస్సు

చెంగల్పట్టు జిల్లా మధురాంతకం చెరువుకు నీటి రాక ఎక్కువ కావడంతో మిగులు జలాలు కిళి నది వైపుగా ప్రవహిస్తున్నాయి. ఓ ప్రైవేటు బస్సు వరద నీటిలో చిక్కుకుంది. సమీప గ్రామస్థులు బస్సులోని ప్రయాణికులను సురక్షితంగా కాపాడారు.

వేగంగా నిండుతున్న చెరువులు

చెన్నైకి తాగునీటిని అందించే చెంబరంబాక్కం చెరువుకు నీటి రాక పెరుగుతూనే ఉంది. మొత్తం నీటిమట్టం 24 అడుగులు కాగా గురువారం సాయంత్రం 22 అడుగులుగా ఉన్న స్థితిలో శుక్రవారం ఉదయం 23.29 అడుగులకు చేరింది. 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సిరుగళత్తూర్, కావనూర్, కున్రత్తూరు, తిరుముడివాక్కం, వళతియంబేడు, తిరునీర్‌మలై, అడయారు తీర ప్రజలకు వరద హెచ్చరికలు జారీచేశారు. 21.30 అడుగుల పుళల్ చెరువు నీటిమట్టం 19.69 అడుగులకు చేరింది. మొదటి విడతగా సెకనుకు 500 క్యూసెక్కులు బయటికి వదిలారు. వడకరై, పుళల్, వడ పెరుంబాక్కం, మంజంబాక్కం, కొసప్పూర్, మణలి ప్రాంతాల ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పూండి చెరువు నుంచి 12 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో కొశస్థలై తీర ప్రాంతాల్లో ఉండే ప్రజలను అప్రమత్తం సందేశాలు పంపారు.

కుట్రాలంలో వరద ఉధృతి

తెన్‌కాశి జిల్లాలోని కుట్రాలం జలపాతాల్లో వరద కారణంగా చిన్న వంతెన కొట్టుకుపోయింది. పోలీసులు గస్తీలో ఉన్నారు. తేని జిల్లాలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై పెద్ద ఎత్తున వరద ప్రవహించింది. వైగై నది జన్మస్థలమైన వెళ్లియనై, అరసరడి తదితర ప్రాంతాల్లో భారీవర్షానికి మూల వైగై నదిలో ఎన్నడూ లేని విధంగా వరద ఏర్పడింది. ప్రజాపనులశాఖ, రెవెన్యూ అధికారులు ఆ ప్రాంతంలో పరిశీలించి తీర ప్రాంతాలకు వరద హెచ్చరికలు జారీచేశారు. మేఘమలై, సురళి, కుంబకరై జలపాతాల్లో పర్యాటకులకు నిషేధం విధించారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పారైలో ఉన్న కూళంగల్, నడుమలై నదుల్లో వరద ప్రవహించింది.

తామిరభరణిలో..

తామిరభరణిలో వరద ఎక్కువ కావడంతో తీర ప్రాంత ప్రజలు సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టరు సూచించారు. తూత్తుక్కుడిలోని శ్రీవైకుంఠం, ఏరల్ తాలుకాలకు వరద హెచ్చరికలు జారీ అయ్యాయి. తిరునెల్వేలిలో కేటీసీ నగర్, కీళనత్తం, తిరునెల్వేలి టౌన్ ప్రాంతాల్లోని నివాసాల్లోకి వరద చేరింది. శుక్రవారం జరగాల్సిన మనోన్మియం యూనివర్సిటీ పరీక్షలు వాయిదా పడ్డాయి. నెల్లైయప్పార్ ఆలయ రథ వీధులు చెరువును తలపించాయి. ఆలయ ఉత్తర మండపంలోకి వరద చేరింది. నాగపట్టిణంలో జాలర్లు చేపల వేటకు వెళ్లేందుకు నిషేధం విధించారు. సముద్రానికి వెళ్లిన మత్స్యకారులు అత్యవసరంగా తీరానికి చేరుకున్నారు.







# ట్రంప్ హామీల అమలుకు బైడెన్ అడ్డుపుల్లలు..!

**తెలంగాణ ముచ్చట్లు ఇంటర్నెట్ డెస్క్:**

వచ్చే నెల డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా మరోసారి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ తరుణంలో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనూహ్య నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొత్తగా అధికారంలోకి రాబోతున్న ట్రంప్‌నకు అడ్డుపుల్ల వేసే మాదిరిగా తన పదవీకాలం చివరి రోజుల్లో నిర్ణయాలు తీసుకుంటున్నట్లు రిపబ్లికన్లు ఆరోపిస్తున్నారు అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిరోజే దాదాపు 25 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేసేందుకు ట్రంప్ సిద్ధమవుతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అమెరికామెక్సికో సరిహద్దులో గోడను పునర్నిర్మించడం కూడా అందులో ఒకటని సమాచారం. ఈ తరుణంలో ఓ విషయం వెలుగులోకి వచ్చింది. వాడుకలో లేని దక్షిణం వైపున్న సరిహద్దు గోడ మెటీరియల్‌ను గప్‌చుప్‌గా అమ్మేస్తున్నట్లు కథనాలు వచ్చాయి. ప్రతిరోజు అర మైలు మేర విలువైన భాగాలను తొలగిస్తున్నట్లు ఆ కథనాల సారాంశం. యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ఏజెంట్ తీసిన ఫుటేజీ ఆధారంగా పేర్కొన్నాయి. ఇప్పటికే ఈ మెటీరియల్‌ను అరిజోనాకు తరలించినట్లు తెలుస్తోంది. ఈ విక్రయం కోసం డిసెంబరు 18న వేలం నిర్వహించనున్నారట. 5 డాలర్ల ప్రారంభ ధరతో ఈ వేలం ఉండనున్నట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారంపై బైడెన్, ట్రంప్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు కానీ.. రిపబ్లికన్లు మాత్రం తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ట్రంప్ పాలన సజావుగా సాగకుండా అడ్డుపుల్ల వేసే మాదిరిగా ఈ చర్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

**న్యూరాలింక్‌పై దర్యాప్తు..**


ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన ట్రంప్‌నకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నుంచి అన్నివిధాలా సాయం అందింది. అప్పటినుంచి ట్రంప్‌నకు సన్నిహితుడిగా మెలుగుతూ ఆయన తీసుకునే నిర్ణయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ తరుణంలో మస్క్‌కు చెందిన న్యూరాలింక్ సంస్థ, ట్విటర్ షేర్ల కొనుగోళ్ల వ్యవహారంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్ దర్యాప్తును వేగవంతం చేయడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై మస్క్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ.. ''ఎస్ఈసీ సిబ్బంది నుంచి ఆరేళ్లుగా ఈ వేధింపులు ఎదుర్కొంటున్నాం. ఇలాంటి ఎత్తులకు మేం బెదిరిపోం. మాకు అన్ని హక్కులు ఉన్నాయి'' అని ఎస్ఈసీ చీఫ్ గారీ గెన్‌స్లర్‌కు ఒక లేఖ రాశారు. ఈ చర్యల వెనక వైట్‌హౌస్ ఉందనే ఉద్దేశంలో విమర్శలు చేశారు. ఈ లేఖను షేర్ చేయగా, మస్క్ స్పందించారు. ''ఓహ్ గారీ.. నన్ను ఇబ్బందిపెట్టే పనులు మీరెలా చేయగలుగుతున్నారు'' అని వ్యంగ్యంగా రాసుకొచ్చారు.

**ఉక్రెయిన్‌కు మళ్లీ ప్యాకేజీ..**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసే రోజు దగ్గరపడేకొద్దీ.. బైడెన్ సర్కారు ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేస్తోంది. తాజాగా మరోసారి భారీగా ప్యాకేజీని ప్రకటించింది. ఆయుధ సహాయం నిమిత్తం 500 మిలియన్ డాలర్ల విలువైన కొత్త ప్యాకేజీని ఇస్తామని తెలిపింది. తాను అధికారంలోకి వస్తే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని.. మూడో ప్రపంచయుద్ధం రాకుండా చర్యలు తీసుకుంటానని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఇటీవల ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలతో జరిగిన భేటీలో ట్రంప్ మాట్లాడుతూ.. యుద్ధాన్ని త్వరగా ముగించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ తరుణంలో రష్యాను రెచ్చగొట్టేలా ఆయుధ సంపత్తికి నిధులు సమకూరుస్తుండటంపై రిపబ్లికన్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

**క్షమాభిక్షలు..**

ఇవేగాకుండా రెండు క్రిమినల్ కేసుల్లో తన కుమారుడు హంటర్ బైడెన్‌కు క్షమాభిక్ష ప్రసాదిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. హంటర్ దోషిగా తేలిన సమయంలో క్షమాభిక్షకు యత్నించబోనని స్పష్టంగా పేర్కొన్న బైడెన్ తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది. అలాగే ఒకేరోజు తన విశేషాధికారాలను వినియోగించి వందల మందికి శిక్షలను తగ్గించడంతోపాటు డజన్ల మందికి క్షమాభిక్ష పెట్టారు. ఆధునిక చరిత్రలో ఒకేరోజు తీసుకున్న అతిపెద్ద క్షమాభిక్ష నిర్ణయంగా దీనిని పేర్కొంటున్నారు.



# మావోయిస్టుల అడ్డాలోకి అమిత్ షా.. ఇక రణరంగమే

**తెలంగాణ ముచ్చట్లు, ఛత్తీష్‌గఢ్ :**


వరుస మావోయిస్టుల ఎన్ కౌంటర్ నేపథ్యంలో కేంద్రమంత్రి అమిత్ షా ఛత్తీష్‌గఢ్ నెలలో అడుగుపెట్టనున్నారు. నెత్తురు ఏరులైపారుతున్న యుద్ధ భూమిలో మూడు రోజులపాటు బస చేయనున్నారు. మావోయిజాన్ని కూకటివేళ్లతో పెకిలించివేయడానికి చేపట్టిన 'ఆపరేషన్ కగార్' కార్యక్రమాలను పరిశీలించనున్నారు. డిసెంబర్ 13 నుంచి 15 వరకూ స్వయంగా భద్రతా బలగాల క్యాంపుల్లోనే స్టే చేయనుండగా.. మరోసారి దేశ వ్యాప్తంగా అలజడి మొదలైంది. అమిత్ షా పర్యటన సందర్భంగా బస్తర్ రేంజ్‌లోని నాలుగు జిల్లాల నుంచి దాదాపు వేయి మంది భద్రతా బలగాలను రంగంలోకి దింపారు. ఈ క్రమంలోనే మావోయిస్టులు కూడా యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలోనే అమిషా పర్యటనకు ముందు భారీ ఎన్ కౌంటర్లు జరగగా 103 మంది మావోయిస్టులు చనిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.2024 అక్టోబర్ 4న ఛత్తీస్ గఢ్ లోని అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్లో 38మంది మావోయిస్టులు చనిపోయారు. ఒకేసారి ఇంతమంది మరణించడం చరిత్రలో తొలిసారి. అలాగే మాహారాష్ట్రలోని గడ్చిరోలిలో 2024 జూలై 17న జరిగిన ఎన్ కౌంటర్లో 12మంది మావోయిస్టులు చనిపోయారు. 2024 మే 10న ఛత్తీస్ గఢ్ లోని బీజాపుర్ జిల్లా పిడియా సమీపంలోని జరిగిన ఎన్ కౌంటర్లో 12మంది నక్సలైట్లు హతమయ్యారు. 2024 ఏప్రిల్ 16 ఛత్తీస్ గఢ్ బస్తర్ రేంజ్ కంకేర్ లో 29మంది మావోయిస్టులను భద్రతా బలగాలు కాల్చిచంపాయి. ఈ నేపథ్యంలో విప్లవాన్ని అణచివేసేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ 'కగార్'ను చేపట్టాయని మావోయిస్టు పార్టీ మండిపడుతోంది. బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు(బీకే-ఏఎస్ఆర్) డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరుతో గురువారం ఓ లేఖను విడుదల చేశారు. ఇందులో భాగంగానే గ్రామాలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు చేస్తూ బూటకపు ఎన్‌కౌంటర్లను నిజమైన ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయని అన్నారు.

మూడున్నర నెలల కాలంలో భద్రతా బలగాలు 103 మందిని పొట్టనబెట్టుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 మంది ఆదివాసీ మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నట్టు తెలిపారు. 2024 చివరి నాటికి మావోయిస్టు పార్టీని మట్టుబెడతామని హోం మంత్రి అమిత్ షా కొన్ని నెలల క్రితమే ప్రతినబూనారని, బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా దేశాన్ని శాసిస్తూ.. కోర్టులు, జైళ్లు, సెబీ వంటి సంస్థలు, ఉపా వంటి చట్టాలను తీసుకొచ్చి హక్కుల కోసం ఉద్యమించే ప్రజలను, విప్లవోద్యమ పోరాటాలను అణచివేస్తున్నదని ఆరోపించారు.

# భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతున్నాం.. కుంభమేళాపై ప్రధాని మోదీ

**తెలంగాణ ముచ్చట్లు, ఉత్తరప్రదేశ్:**



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది మహాకుంభమేళా జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ తాజాగా ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి సంబంధించి పలు ప్రాజెక్టులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసారి జరగనున్న మహాకుంభమేళాలో తొలిసారిగా ఏఐ, చాట్‌బాట్ సేవలు వినియోగించుకోబోతున్నామని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మహాకుంభమేళాకు దేశ ప్రజలందరూ తరలిరావాలని ప్రధాని పిలుపునిచ్చారు. ''ప్రయాగ్‌రాజ్.. భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతోంది. మహాకుంభమేళాతో దేశం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నతస్థితికి చేరుకుంటుంది. ఈ వేడుకను ప్రపంచ దేశాలు చర్చించుకునే విధంగా ఘనంగా నిర్వహిస్తాం. భారతదేశం అంటేనే పవిత్ర స్థలాలకు పుట్టినిల్లు లాంటిదని '' ప్రధాని మోదీ అన్నారు. ఇదిలాఉండగా.. మహాకుంభమేళాలో అత్యవసర సమయాల్లో సిబ్బంది చేరుకోని ప్రాంతాలకు వెళ్లడం కోసం మూడు రోబోటిక్ ఫైర్ టెండర్లను ఉపయోగించనున్నామని అధికారులు తెలిపారు. ఈ రోబోలు మెట్లు ఎక్కడంతో సహా మంటలకు కూడా అదుపు చేస్తాయని చెప్పారు. అలాగే 35 మీటర్ల ఎత్తు నుంచి నీటిని స్ప్రే చేసే ఆర్టిక్యూలేటింగ్ వాటర్ టవర్‌లు, అలాగే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అయితే అగ్నిమాపక సేవల కోసం గత కుంభమేళా కోసం కేంద్రం రూ.6కోట్లు కేటాయించగా.. ఈసారి దాన్ని రూ.67 కోట్లకు పెంచినట్లు వెల్లడించారు.

# అమెరికా నుంచి 18 వేల మంది భారతీయులు ఔట్

**తెలంగాణ ముచ్చట్లు, డెస్క్:**

వచ్చే ఏడాది జనవరిలో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. అధికారం చేపట్టిన వెంటనే తాను అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటానని ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు అనుగుణంగానే ఆయన అధికారిక ఆదేశాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అమెరికా ఇమిగ్రేషన్ అధికారులు కూడా అక్రమంగా ఉంటున్నవారి జాబితాను రుపొందించే పనిలో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే 18 వేల మంది ప్రవాస భారతీయలకు అమెరికాలో డిపోర్టేషన్ ముప్పు ఉండనున్నట్లు తెలుస్తోంది.

ఇదిలాఉండగా.. అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారికి సంబంధించి యూఎస్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కొన్ని రోజుల క్రితమే గణాంకాలు రిలీజ్ చేసింది. ఈ జాబితాలో మొత్తం 14.40 లక్షల మంది ఉన్నారు. ఇందులో 2.61 లక్షల మందితో హోండరస్ మొదటిస్థానంలో ఉంది. గ్వాటెమాలా, మెక్సికో, ఎల్ సాల్వేడార్ దేశాలకు చెందిన వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. ఈ లిస్టులో 17,940 మంది భారతీయులు కూడా ఉన్నట్లు ఇమిగ్రేషన్ విభాగం తెలిపింది. అలాగే 37 వేల మంది చైనీయులు కూడా ఈ డిపోర్టేషన్ ముప్పును ఎదుర్కోనున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ప్రస్తుతం యూఎస్‌లో లక్షలాది మంది భారతీయులు అనధికారికంగా ఉంటున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సరైన డాక్యుమెంట్లు లేకపోవడంతో వీళ్లందరూ చట్టబద్ధత కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఐసీఈ నుంచి క్లియెన్స్ రావడం కోసం ఇంకా ఏళ్ల సమయం పట్టనున్నట్లు సమాచారం. మరోవైపు గత మూడేళ్లలో అక్రమంగా అమెరికాలోకి వస్తూ వేలాది మంది భారతీయులు పట్టుబడుతున్నారు .

# కెనడాలో ముగ్గురు భారతీయ విద్యార్థులు హత్య..

**స్పందించిన విదేశాంగ శాఖ**


**తెలంగాణ ముచ్చట్లు ,ఇంటర్నెట్ డెస్క్:**



కెనడాలో ఇటీవల ముగ్గురు భారతీయ విద్యార్థులు హత్యకు గురైన ఘటనపై భారత విదేశాంగ శాఖ మంత్రి స్పందించింది. ఈ ఘటనలపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విదేశాంగశాఖ చర్యలు తీసుకుంటోందని పేర్కొంది. ఒట్టావాలోని భారత హైకమిషన్‌తో పాటు టోరంటో, వాంకోవర్‌లో కాన్సులేట్‌లను అప్రమత్తం చేసినట్లు తెలిపింది. అలాగే భారతీయులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కెనడా అధికార యంత్రాంగంతో చర్చలు జరుపుతున్నామని చెప్పింది. విదేశాల్లో ఉన్న భారత పౌరుల రక్షణే కేంద్రానికి తొలి ప్రాధాన్యమని స్పష్టం చేసింది. ప్రస్తుతం కెనడాలో ఉన్న భారతీయులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొంది. అధికారిక గణాంకాల ప్రకారం కెనడాలో దాదాపు 4 లక్షల మంది భారతీయ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారు. ఇదిలాఉండగా.. ఈ మధ్యకాలంలో అమెరికా, కెనడాలో భారతీయ విద్యార్థులు మృతుల ఘటనలు చాలా జరుగుతున్నాయి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. అలాగే హత్యలు కూడా జరిగిన సందర్భాలు ఉన్నాయి. దీంతో ఉన్నత చదువుకోసం విదేశాల్లోకి వెళ్లి అక్కడ చదువుకునే పరిస్థితులు కూడా ఆందోళనకరంగా మారింది.

# మనవరాలి వయసున్న బాలికపై వృద్ధుడు అత్యాచారం..

**తెలంగాణ ముచ్చట్లు ,నిజామాబాద్ :**



చూడ్డానికి తాత వయసుంటాడు. మనవరాలి వయసున్న బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న కారణంతో గ్రామస్థులంతా ఒక్కటై ఆ వృద్ధుడిని తీవ్రంగా కొట్టారు. దీంతో ఆ దెబ్బలు తట్టుకోలేక అతడు మరణించాడు. ప్రస్తుతం ఈ రచ్చ ఆ గ్రామంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదంతా తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే..

**ఏం జరిగిందంటే?**

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామంలో దారుణం జరిగింది. అదే గ్రామానికి చెందిన ఓ బాలిక సరుకులు కొనేందుకు కిరాణా షాపుకి వెళ్లింది. అక్కడ షాప్ నిర్వాహకుడు అయిన వృద్ధుడు ఆ బాలికపై కన్నేసినట్లు తెలిసింది. దీంతో అదే సమయంలో ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు సమాచారం.

ఇక అక్కడ జరిగిందంతా ఆ బాలిక ఇంటికెళ్లి తన అమ్మ నాన్నలతో చెప్పగా.. ఊరు ఊరంతా ఈ విషయం పాకింది. దీంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతా ఒక్కటయ్యారు. ఎలాగైనా ఆ వృద్ధుడికి తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నారు. గ్రామస్థులంతా ఒక్కటై ఆ వృద్ధుడిపై దాడికి పాల్పడ్డారు. ఆ దాడిలో తీవ్ర గాయాలపాలయ్యాడు.

అనంతరం ఇంకొందరు అతడిని హాస్పిటల్‌కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. కానీ దెబ్బలు గట్టిగా తగలడంతో ఆ వృద్ధుడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఆ గ్రామానికి చెందిన కొందరు తగిన గుణంపాఠం జరిగిందని అంటుంటే.. మరి కొందరు మాత్రం ఇది న్యాయవ్యవస్థకే అప్పగించాల్సి ఉండాలని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణి

**ఉమ్మడి ఖమ్మం ,తెలంగాణ ముచ్చట్లు:**
రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన పగిళ్ళపల్లి అప్పమ్మకు అనారోగ్య కారణంగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు పెట్టుకున్నారు వారికి 60 వేల రూపాయలు చెక్కు మంజూరు అయినది గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు ఆమెకు చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో పగిళ్ళపల్లి నారాయణ మట్టా రవి మట్టా మల్లయ్య మట్టా శంకరరావు తదితరులు పాల్గొన్నారు




## రేపు 12వ వరంగల్ మహానగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలు

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**
కాజీపేట్ లోని ఫాతిమా నగర్ లో ఉన్న పునీత అంతోని కళా పుణ్యక్షేత్రం లో రేపు వరంగల్ మహానగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు బిషప్ ఉడుముల బాల తెలిపారు. కాజీపేట్ లోని మీడియా పాయింట్లు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిషప్ లు పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ వేడుకలను కుల, మత, జాతి భేదాలు లేకుండా త్రీ నగర ప్రజలందరికీ హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యము సంఘాలకు అతీతంగా క్రైస్తవులు ఒకచోట చేరి ఈ లోకానికి పాపుల రక్షణార్థమై జన్మించిన బాల యేసును ఆరాధించుట దేవుని స్తుతించుట కృతజ్ఞతలు చెల్లించుట కీర్తించుట ఒకే హృదయముతో ఒకే రీతిగా దేవుని స్తుతించి ఆరాధించుట కొరకు విశేష విధంగా మన త్రీ నగర పట్టణాలు యావత్తు తెలంగాణ రాష్ట్రంపై దేవుని వరాలు కురియాల అని మనమంతా ఒక వసుదైక కుటుంబం గా జీవించాలని ప్రార్థిస్తూ క్రీస్తు జయంతిని కొనియాడుతూ ఈ పండగ ఆనందాన్ని అందరు పొందాలని వారి కోరారు. ఈ వేడుకలలో శ్రీ నగర క్రైస్తవ సంఘాల పెద్దలు బిషప్స్ పాస్టర్స్ సంఘ పెద్దలు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థిస్తారన్నారు. ఈ పండగను పురస్కరించుకొని పాటల పోటీలు, కొరియోగ్రఫీ, బైబిల్ క్విజ్ , ప్రసంగాల పోటీలు నిర్వహించడం జరిగినదని 15వ తారీఖున జరిగే ఐక్య క్రిస్మస్ వేడుకల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేస్తామన్నారు ఈ వేడుకలలో పునీత సిసిలియా సంగీత అకాడమీకి చెందిన డివైన్ మెలోడీస్ ని 100 మంది కీ పైగా గాన కళాకారులతో క్రీస్తు జయంతి మధుర సంగీత గీతాలాపన రెవరెండ్ ఫాదర్ సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రీస్తు జయంతి ప్రతిబింబించే నృత్యాలు అన్ని సంఘాల ప్రతినిధులచే క్రీస్తు జయంతి శుభసందేశాలు ఉంటాయని అన్నారు వరంగల్ హనుమకొండ కాజీపేట లోనున్న క్రైస్తవ సంఘాల ప్రజలందరూ ఈ కార్యక్రమానికి వచ్చే దేవుని ఆరాధించి ఆశీర్వాదం లో పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిషప్ డానియల్ కళ్యాణపు, బిషప్ మార్కండేయ, ఫాదర్ టి జోసఫ్, ఫాదర్ మర్రెడ్డి, ఫాదర్ సురేందర్, ఫాదర్ సురేష్, ఫాదర్ అను కిరణ్, ఫాస్టర్ జాషువా, రవికిరణ్, క్రిష్టఫర్ బొజ్జ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే

- ఇంటి స్థలం ఉండి ఇల్లులేకుండా ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత
- ఇంటి స్థలం లేని వారికి రెండవ దశ మంజూరవుతాయి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఇంటి ఇంటి సర్వే లో బాగంగా శుక్రవారం రోజు పెంబర్తి గ్రామంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేశారు. సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి హేమలతను సర్వే విషయం అడిగి తెలుసుకుని సర్వే జరుగు విధానాన్ని పరిశీలించారు.ఇంటి స్థలం ఉండి ఇల్లులేకుండా ఉన్న వారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు మంజూరవుతాయని ఇంటి స్థలం లేని వారికి రెండవ దశ మంజూరవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ నోడల్ అధికారిరాజేంధర్, హాసన్ పర్తి ఎంపిడిఓ జె.ప్రవీణ్ కుమార్,ఎంపీఓ కట్ల కరుణాకర్ రెడ్డి,తహసీల్దార్ చల్ల ప్రసాద్, ఇందిరమ్మ ఇండ్ల కమిటి చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్, కమిటి సభ్యులు జోరుక పూల,తాళ్లపెల్లి రమాదేవి రమేష్,గోపాల్,కొయ్యడ సునీల్,సౌరం సుధాకర్,కారోబార్ చాతల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ కేసు.. ఆర్జీవీ నాలుగు ప్రశ్నలు..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**
సంధ్య థియేటర్ ఘటన కేసులో అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఇప్పటికే పలువురు స్పందించారు. తాజాగా దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. 'అల్లు అర్జున్ కేసు గురించి సంబంధిత అధికారులకు నా 4 ప్రశ్నలు' అంటూ పోస్టు పెట్టారు. ఆర్జీవీ అడిగిన ప్రశ్నలివీ..పుష్కరాలు, బ్రహ్మోత్సవాల తోపులాటలో భక్తులు చనిపోతే దేవుళ్లను అరెస్టు చేస్తారా?

ఎన్నికల ప్రచారాల తొక్కసలాటలో ఎవరైనా మరణిస్తే రాజకీయ నాయకులని అరెస్టు చేస్తారా?సినిమాల ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌లో ఎవరైనా చనిపోతే హీరో, హీరోయిన్లని అరెస్టు చేస్తారా?



భద్రత ఏర్పాట్లను పోలీసులు, నిర్వాహకులు తప్ప హీరోలు, నాయకులు ఎలా కంట్రోల్ చేయగలరు?





## సంక్రాంతి నాటికి
# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పూర్తి

- రాష్ట్రంలో 580 ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలు యాప్ లో నమోదు
- డిసెంబర్ చివరి వరకు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి
- రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం
- కూసుమంచి పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్డు, టార్పాలిన్ కవర్ ఇళ్లు ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ది చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి కూసుమంచి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు.

గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని మంత్రి తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఎటువంటి ఇబ్బంది రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని, మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీ లకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## రైల్వే జీఎంకు వినతి పత్రాన్ని సమర్పించిన రైల్వే జేఏసీ


**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**
కాజీపేట్ లో నిర్మాణం అవుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులను సందర్శించడానికి శుక్రవారం వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ బృందం 15 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి పత్రంలోని అంశాలు ఈ విధంగా ఉన్నాయి కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని, కాజీపేట రైల్వే పాలి క్లినిక్ ను సబ్ డివిజనల్ ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తూ సరైన సిబ్బందిని నియామకం చేయాలని, వ్యాగన్ పిఓహెచ్ పనులను వేగవంతం చేయాలని, కాజీపేట టౌన్ స్టేషన్ను రైల్వే కారిడాల్ లాగా నిర్మాణం చేయాలని, సౌత్ సెంట్రల్ రైల్వేలో 1000 ఎలక్ట్రికల్ లోకోమోటివ్స్ దాటినందున కాజీపేటలో ఎలక్ట్రిక్ లోకో పి ఓ హెచ్ ను నిర్మాణం చేయాలని, కాజీపేట రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ భవన నిర్మాణం జరిగి 138 సంవత్సరాలు గడిచాయి కనుక రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కు నూతన భవనం నిర్మించి ఇవ్వాలని, రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ లో 3200 సభ్యత్వం కలిగిన ఇనిస్టిట్యూట్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని, కాజీపేట్ రైల్వే జర్నలిస్టులో మహిళ సభ్యులకు ప్రత్యేక వసతులు కల్పించాలని, రైల్వే స్టేడియం లో సింథటిక్ వాకింగ్ ఉడెన్ కోర్టుగా మార్చాలని ,గత 15 సంవత్సరాలుగా రైల్వే కార్మికుల ఆకాంక్ష అయిన స్విమ్మింగ్ ఫూల్ ను నిర్మాణం చేయాలని, రైల్వే స్టేడియం లో రోడ్డుకు అనుసంధానంగా మట్టిని నింపి అందులో వర్షం నీళ్లు నిలవకుండా ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేడియం లోకల్ బస్టాండ్ కూడా వైపు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని , రైల్వే కమ్యూనిటీ హాల్ పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి దానికి వేసిన నిర్మించి రెండవ డైనింగ్ నెలకొల్పా లంటూ వినతి పత్రాన్ని జనరల్ మేనేజర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి, రాఘవేందర్ చైర్మన్ కొండ్ర నర్సింగ్ రావు కో కన్వీనర్ డి రవీందర్, రమేష్, భాస్కర్ ,లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్లు అనుమాల శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్, ఉదయ భాస్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ముప్పుపై ఉన్నతస్థాయి కమిటీ వేయండి

- లోక్ సభలో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,090 ఎకరాలు మునిగిపోతాయని తెలిపిన రామ సహాయం..

**ఉమ్మడి ఖమ్మం ,తెలంగాణ ముచ్చట్లు:**
ఆంధ్ర ప్రదేశ్ నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పై తీవ్ర ప్రభావం పడనుందని.. ఈ సమస్య పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ వేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం లోక్ సభలో 377 నిబంధన ద్వారా ఈ అంశాన్ని ప్రస్తావించి..కేంద్ర జలశక్తి మంత్రికి విన్నవించారు. గోదావరి నదిలో ఫుల్ రిజర్వాయర్ లెవెల్(ఎఫ్ఆర్ఎల్)+45.72 మీటర్లు మరియు 194.60 టీఎంసీ ల నిల్వ సామర్థ్యంతో వినియోగించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు, అశ్వాపురం, దుమ్ముగూడెం మండలాల్లోని అనేక ప్రాంతాలు, వ్యవసాయ భూములు మునిగిపోతాయని తెలిపారు. దాదాపు 1,090 ఎకరాలను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.

బ్యాక్ వాటర్ సమస్యను పరిష్కరించాలి..గోదావరి వరదల ప్రభావం నుంచి భద్రాచలం, దాని పరిసర ప్రాంతాలను రక్షించేందుకు



2002-03లో వరద అడ్డుకట్టలను నిర్మించినట్లు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తెలిపారు. కిన్నెరసాని, ముర్రేడు వాగుల వల్ల బ్యాక్ వాటర్ ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. ఇటీవలి కాలంలో భద్రాచలంలో తీవ్రమైన వరదలు వచ్చాయని అదనపు వరద బ్యాంకుల నిర్మాణానికి రూ.4,100 కోట్లను తెలంగాణ ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. సంజీవ్‌రెడ్డిపాలెం నుంచి అమ్మగారిపల్లి వరకు, భద్రాచలం నుంచి దుమ్ముగూడెం మండలం వరకు గోదావరికి ఇరువైపులా 83 కిలోమీటర్ల మేర వరదను నిలువరించేలా.. అడ్డుకట్టలను నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు మండలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని..సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ వేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## బిజెపి తోటే భారతదేశం సంపూర్ణ అభివృద్ధి సాధ్యం

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్

**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు:**
అవినీతి అక్రమాల్లో కూడుకపోయినా బీఆర్ఎస్ పార్టీ, అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ గడపగడపకు తీసుకపోతూ ప్రజలకు తెలియజేయాలన్నారు. అలాగే అవినీతి అక్రమాలు కూరుకుపోయిన బిఆర్ఎస్ ను,ప్రజలకు హామీలు ఇచ్చి విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజలు బిజెపి పాలనను కోరుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలోనే నూతన బూత్ కమిటీ అధ్యక్షులు బయ్య శ్రీనివాస్,కుక్కల కుమారస్వామి,మాచర్ల స్వామిలను ఎన్నికైన పత్రాలను అందజేసి అభినందించారు.మీరందరూ పార్టీ కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపుతో పాటు పదవులు అందివస్తాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి కళ్యాణ్, భాష బోయిన రాజేందర్,కుక్కల సదానందం,బయ్య



సతీష్, బయ్య సదానందం, గండి సాయి, ప్రీతి తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## రైల్వే వ్యాగన్ ,కోచ్ తయారీ యూనిట్‌లను
# సందర్శించిన రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

- ప్రస్తుతం 50% పనులు పూర్తి
- `వచ్చే ఆగస్టు నెలలో అందుబాటులోకి

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**

కాజిపేట్ లో అన్ని రకాల రైల్వే ఇంటిగ్రేటెడ్ వ్యాగన్ కోచ్ ల తయారీ పరిశ్రమలను పూర్తిస్థాయి అత్యుత్తమ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. సికింద్రాబాద్ నుండి కాజీపేటకు ప్రత్యేక రైల్లో అధికారుల బృందంతో శుక్రవారం విచ్చేసిన రైల్వే జీఎం కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే వ్యాగన్, కోచ్ ఇంటిగ్రేటెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ను ఆయన సందర్శించారు. మ్యానుఫ్యాక్చరింగ్ జరిగే ప్రాంతంలో రైల్వే జీఎం కలియ తిరుగుతూ జరుగుతున్న పనుల అభివృద్ధిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు షెడ్ మ్యాపును తిలకించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నుండి రైల్వే ఇంటిగ్రేటెడ్ షెడ్డుగా నమూనాలు మార్చాలని అధికారులకు పవర్ ప్రజెంటేషన్ చేశారు. అనంతరం రైల్వే జంక్షన్ పరిధిలోని ఆర్ఆర్ఐ క్యాబిన్, రన్నింగ్ రూమ్ లతోపాటు తదితర కార్యాలయాలను తనిఖీ చేశారు. కాజీపేట జంక్షన్ లో అమృత్ భారత్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను జీఎం తనిఖీ చేశారు. పనుల నాణ్యతతో షెడ్యూల్ లోపు నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న రైల్వే ఇంటిగ్రేటెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ షెడ్డు లలో లేనటువంటి అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, అన్ని వసతులు సౌకర్యాలతో రైలు ఇంజన్ లతో పాటుగా అన్ని రకాల రైల్వే కోచ్ లు తయారు కాబోతున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న రైల్వే తయారీ పరిశ్రమలో ఇప్పటికే దాదాపు 50 శాతం పనులు పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నిర్మాణం 2025 ఆగస్టు వరకు పనులు పూర్తయి అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్మాణం చేస్తున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్ఎం బర్తే కుమార్ జైన్, పీ సీఎం మధుసూదన్ రావు, సీనియర్ డిఎన్ఎ రామారావు, స్టేషన్ మాస్టర్ అగ్గి రవీందర్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.





## ఆగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

- ఖిల్లా ఘనపూర్ ఎంపీడీవో వెంకటాచారి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

ఖిల్ల ఘనపూర్ మండలం ఎంపీడీవో వెంకటాచార్య ఆధ్వర్యంలో ఆగరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారులను గుర్తించి వివరాలను పరిశీలించారు. అధికారులతో కలిసి మండల కాంగ్రెస్ నాయకులు మున్నూరు జయకర్ పాల్గొని లబ్ధిదారులు ఉంటున్న ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మున్నూరు జయకర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించి అర్హులని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం 5 లక్షలు అందజేస్తుందని తెలిపారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి ప్రజల నుండి వివరాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాచారి, గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు మున్నూరు జయకర్, బాలు, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,తెలంగాణ ముచ్చట్లు:**

మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహణపై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కార్యక్రమంలో ఏదైనా పొరపాటు జరిగితే ఆయా శాఖల అధికారులకు శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన త్రాగు నీరు అందించాలని అన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లు పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లితండ్రులు వస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధత అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారులు, వార్డెన్ లు, ప్రిన్సిపాల్స్ పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, మోడల్ రెసిడెన్షియల్ , కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాలు 80 విద్యాసంస్థలలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెసిడెన్షియల్ గురుకులాలు, హాస్టల్ లలో డైట్, కాస్మోటిక్ చార్జిల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఈనెల అనగా శనివారం చేపట్టినందున జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పగడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు జిల్లాలోని వసతి గృహాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి భోజనం చేయనున్నారని, ఏర్పాట్లు పండుగ వాతావరణంలో ఉండాలని ఆయన అధికారులను సూచించారు. విద్యార్థులకు కొత్త డైట్ చార్జీల ప్రకారం చికెన్ కర్రీ , బగారా రైస్, మిల్ మేకర్ కుర్మా, సాంబార్, పెరుగు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అన్నారు.





## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్, తెలంగాణ ముచ్చట్లు:**

పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు అన్నీ ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు, ఇతర చిల్లర దుఖానాలు మూసివేయాలి జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిధిలో డిసెంబర్ 15 నుండి 16 వరకు జరిగే టిజిపిఎస్సి గ్రూప్II పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉంది. 2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 15 నుండి 16 వరకు 16 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్ II పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 07:00 వరకు అంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా జిల్లా పోలీస్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. మొత్తం జిల్లాలో 200 మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే పరీక్షా కేంద్రాలకు దగ్గరలో ఉండే జిరాక్స్ షాపులు,ఇతర వాటిని ముందుగానే మూసి ఉంచేలా దుకాణదారులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి అభ్యర్థులు, కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తప్ప ఇతరులను అనుమతించకూడదని తెలిపారు.

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో ఉండాలని పరీక్ష డిసెంబర్ 15 నుండి 16 రెండు రోజులు జరుగుతుందని మొదటి సెషన్ ఉదయం 10:00 నుండి 12:30 వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 03:00 నుండి 05:30 వరకు జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఉ 08:30 నుండి 09:30 గంటలకు వరకు అనుమతిస్తామని మధ్యాహ్నం సెషన్ లో 01:30 నుండి 02:30 వరకు మాత్రమే అనుమతిస్తామని తెలియచేశారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గుర్తింపు కొరకు బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్రలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు వీలుగా అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంటన్నర ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు, పరీక్షకు సంబంధించిన నిబంధనలు పూర్తిగా హాల్ టికెట్ లో పొందుపరిచి ఉంటాయని, అభ్యర్థులు ఒకటికి రెండుసార్లు హాల్ టికెట్ లోని నిబంధనలు చదువుకోవడం మర్చిపోవద్దని, అభ్యర్థులను నిబంధనల ప్రకారం మాత్రమే పరీక్ష హాలుకు రావాలని, అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా మొబైల్ ఫోన్, క్యాలిక్యులేటర్, వాచ్, బెల్ట్ తదితర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెస్ కు అనుమతి లేదని, పరీక్షా కేంద్రం గేటు బయటే అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి పంపాలన్నారు. అభ్యర్థులు తమ వెంట డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్ సరైన ఫోటో గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు నియమించిన రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు , లయజన్ అధికారులు సమన్వయం చేసుకొని పరీక్షలు సజావుగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రం చుట్టూ 360 డిగ్రీలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల్లోనికి అభ్యర్థులు చీఫ్ సూపర్డెంట్ లకు, అబ్జర్వర్లకు,బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు,మరియు ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉందని అన్నారు.అభ్యర్థులకు సూచనలు పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 08.30 నుండి 09:30 గంటల నుండి ఉదయం సెషన్‌కు మరియు మధ్యాహ్నం 01.30 నుండి 02:30 వరకు మధ్యాహ్నం సెషన్‌కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని, ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూసుకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు.ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని జిల్లా ఎస్పీ అన్నారు. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, ఎలాంటి వాచ్ లు, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు. ఎగ్జామ్ పూర్తి అయ్యేంత వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైయల్ 100 కు గాని సంప్రదించాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నేటి సిపిఎం బహిరంగ
# సభను జయప్రదం చేయండి

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**



సిపిఎం పార్టీ హనుమకొండ జిల్లాలో శనివారం నిర్వహించే బహిరంగ సభకు జిల్లాలోని సీపీఎం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజవంతం చేయాలని హసన్ పర్తి మండల సిపిఎం కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు కోరారు. కార్యదర్శి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు హసన్ పర్తి బస్టాండ్ కూడలి నుండి శుభమస్తు గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు జి.నాగయ్య హాజరువుతున్నట్లు తెలిపారు.



## గార్మి షరీఫ్ ను
# దర్శించుకున్న వినయ్ భాస్కర్

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**

కాజీపేట చింతల్ బస్ లోనే గౌసే ఆజాం దస్తగిరి రహమతుల్లా వద్ద జరుగుతున్న గార్మి షరీఫ్ ను మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ దర్శించి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు



## సర్వేలో తప్పిదాలకు తావివ్వొద్దు

- అర్హులకు లబ్ధి చేకూర్చాలి
- శిథిలావస్థలోని ఇళ్లలో ఉంటున్న వారి వివరాలనూ సేకరించాలి.
- అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం

**చిన్నశంకరంపేట,తెలంగాణ ముచ్చట్లు:**

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పిదా లకు తావివ్వొద్దని, అర్హులకు లబ్ది చేకూరేలా యాప్లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలో

మాందాపూర్ గ్రామంలో కొన్నసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్ వివరాల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 469 గ్రామపంచాయతీలలో నాలుగు మున్సిపాలిటీలలోగల 75 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే అత్యంత పారదర్శకంగా కొనసాగుతుందని మొదటి విడతగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని, విడతల వారీగా ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు. శిథిలావస్థకు చేరిన పురాతన ఇళ్లలో నివాసముంటున్న వారు కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు వస్తే వారి వివరాలను సైతం యాప్లో పొందుపర్చాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఒక్కో దరఖాస్తుదారుని పూర్తి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది. రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురువుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంతమంది వివరాలు సేకరించారు. ఆన్లైన్లో ఎన్ని అప్లోడ్ చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా సర్వే వేగవంతం అయ్యేందుకు..సంబంధిత పత్రాలను దరఖాస్తుదారులు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి దామోదర్, పంచాయతి కార్యదర్శి కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో
# రైతులకు సంకెళ్లు సిగ్గుచేటు

- బానోతు భద్రు నాయక్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజా ప్రభుత్వమని చాటుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు సంకెళ్లు వేయడం సిగ్గుచేటని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయం లో ఖమ్మం జిల్లాలో రైతులకు సంకెళ్లు వేసిన సంఘటన పై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ నేడు తన పాలనలో ఇటువంటి ఘటనలకు ఆస్కారం ఇవ్వటం ఓటు వేసి గెలిపించిన ప్రజలకు అవమానకరమన్నారు. ఈ విషయంలో కొంతమంది పోలీసులను సస్పెండ్ చేయడం , ముఖ్యమంత్రి దీనిని ఖండించడం సరిపోద్దన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





# రాజీయే రాజ మార్గము

- **లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి**
- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.శారద**

**మెదక్,తెలంగాణ ముచ్చట్లు:**

మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వ ర్యంలో శనివారం (డిసెంబర్ 14) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్ పి. లక్ష్మీ శారద తెలిపారు.జిల్లాలోని అన్ని కోర్టుల్లో జరగనున్న ఈ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్ కేసులు, భార్యభర్తల తగాదాలు, కుటుంబ సమస్యలు, మోటార్ వాహన ప్రమాదాలు, బ్యాంకింగ్, ఫైనాన్స్, చిట్ ఫండ్ కేసులతో పాటు ఇతర రాజీ సాధ్యమైన కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు ఆమె వివరించారు.

**రాజీదారులకు సూచనలు:**
జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ, "ఈ లోక్ అదాలత్ రాజీ సాధ్యమైన కేసుల పరిష్కారానికి మంచి అవకాశం. కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇది కేసుల పరిష్కారం ద్వారా సమయం, వ్యయం తగ్గించడంలో సహాయపడుతుంది," అని పేర్కొన్నారు.

**కేసుల పరిష్కారంలో లక్ష్యాలు:**
జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసుల భారం తగ్గించడమే లక్ష్యమని, ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని ఆమె కోరారు.

**కార్యక్రమం ప్రాధాన్యత:**
జాతీయ న్యాయ సేవా సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్ నిర్వహణ జరుగుతోంది. జిల్లాలోని వివిధ కోర్టుల్లో భారీ సంఖ్యలో కేసులు సామరస్య పూర్వకంగా పరిష్కారం కావచ్చని ఆశిస్తున్నారు.

**పిలుపు:**
"రాజీయే రాజమార్గం" అని పిలుపునిచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ప్రజల భాగస్వామ్యంతో ఈ లోక్ అదాలత్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ లోక్ అదాలత్ ద్వారా న్యాయ వ్యవస్థపై భారాన్ని తగ్గించి, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యం అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

# నేడు మధిరలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

- **బోనకల్ గురుకుల పాఠశాల విద్యార్థులతో డిప్యూటీ సీఎం సహపంక్తి భోజనం**

**ఖమ్మం బ్యూరో , తెలంగాణ ముచ్చట్లు:**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శని, ఆదివారాల్లో మధిర నియోజకవర్గంలో పర్యటిస్తారు. శనివారం ఉదయం 11:40 గంటల నుంచి మధ్యాహ్నం 02: 20 గంటల వరకు బోనకల్ లోని బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను తెలుసుకుంటారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భోజనం చేస్తారు. దీనికి ముందు ఉదయం 9:20 గంటలకు చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చేరుకొని ఇటీవల పితృ వియోగం పొందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు బోనకల్ మండలం ముసికుంట్ల గ్రామానికి చేరుకొని ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డును ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2:30 గంటలకు 19.45 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శాంతినిలయం వద్ద శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు రావినూతల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు గోవిందపురం గ్రామానికి చేరుకొని ఐదు రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 5:15 గంటలకు జానకిపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6 గంటలకు రాపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఎన్ఆర్ఈజీఎస్ రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6:45 గంటలకు రంపిమల్ల గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు.

**15న మధిర మండలంలో డిప్యూటీ సీఎం పర్యటన**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం మధిర గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి పక్కన నిర్మించనున్న ఫుట్ పాత్, డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ముదిగొండ మండలం వి.వి కిష్టాపురం గ్రామానికి చేరుకుని ఉదయం 11:30 గంటలకు మట్టా బాబురామ్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరవుతారు. ఆ తర్వాత హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు.అని ఉప ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.




# వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

**నర్సంపేట తెలంగాణ ముచ్చట్లు:**

దేశంలోని రైతాంగం పట్ల, వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్నలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏ.ఐ. పీ.కే.ఎస్. వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం మైదంపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెచ్చల రంగారెడ్డి,చంద్రన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక క్వింటల్ వరి ధాన్యానికి తరుగు పేరిట 5 నుండి 7 కిలోల చొప్పున తీస్తూ రైతులను నిలువున దోచుకుంటున్న అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని,పోడుభూమి పట్టాలు లేని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఆంక్షలు విధిస్తూ పోడు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను దొడ్డు ధాన్యానికి కూడా వర్తింప చేయాలని అన్నారు. వరి, పత్తి ,మొక్కజొన్న, మిర్చి, ఇతర అన్ని రకాల పంటలకు పంట బీమా పథకాన్ని, అలాగే రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 15,000 వేల రూపాయలు ఇస్తానని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని, లేకపోతే రైతు కూలీలంతా సంఘటితమై ఢిల్లీ తరహాలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏ.ఐ.పి.కె.ఎస్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు ధార లింగన్న,కత్తుల కొమురయ్య, గటికొప్పుల రవి, కుమార్,యాకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

# రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ స్తంభన

**చిన్నశంకరంపేట,తెలంగాణ ముచ్చట్లు:**



సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె ఐదవ రోజుకు చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో మౌలిక విద్యా కార్యాలయాలు, కేంద్రాలు పని చేయకుండా పూర్తిగా నిలిచిపోయాయి. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలో కూడా ఈ సమ్మె ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది.జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు మాట్లాడుతూ, "ఈ సమ్మెతో ఎంఆర్సీలు, డీఈఓ ఆఫీసులు, కేజీవీబీ, యూ.ఆర్.ఎస్ కేంద్రాలు పూర్తిగా పనికిరాకుండా పోయాయి. విద్యాశాఖ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయి. ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించడంతో ఈ ఉద్యమం మరింత బలపడి ముందుకు సాగుతోంది," అని తెలిపారు.

**ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు:**
ఆకుల రాజు మాట్లాడుతూ, "తమ డిమాండ్లపై ప్రభుత్వం నిష్క్రియంగా వ్యవహరిస్తోంది. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. కేజీవీబీ మరియు యూ.ఆర్.ఎస్ కేంద్రాల్లో విద్యా బోధనకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఉద్యోగులకు బకాయిలు చెల్లించడం లాంటి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు.

**ముఖ్య డిమాండ్లు:**
1.ఉద్యోగ స్థిరీకరణ: సమగ్ర శిక్ష ఉద్యోగులకు స్థిరత్వం కల్పించాలి.
2.పెండింగ్ వేతనాలు: సకాలంలో వేతనాలు చెల్లించి ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించాలి.
3.పునర్వ్యవస్థీకరణ స్పష్టత: ఉద్యోగుల భవిష్యత్తును సురక్షితంగా ఉండేలా స్పష్టమైన పథకాలను ప్రకటించాలి.


**సమ్మె కారణంగా ప్రభావం:**
- విద్యాశాఖ కార్యాలయాలు మూసివేయబడటంతో పలు కీలక పనులు నిలిచిపోయాయి.
- విద్యార్థుల కోసం చేపట్టిన పలు పథకాల అమలు మందగించిపోయింది.
- ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో సమ్మె మరింత ఉధృతమవుతోంది.

తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని సమగ్ర శిక్ష ఉద్యోగులు స్పష్టం చేశారు. "ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలి. ఆప్తులైన విద్యా వ్యవస్థకు మరింత నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి," అని ఆకుల రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత నాయకులు పాల్గొన్నారు. విద్యా రంగం స్తబ్దత నుంచి బయటపడాలంటే తక్షణ చర్యలు తీసుకోవాలి అని వారంతా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సరస్వతీ పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయండి

- **భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడండి**
- **సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగులో అధికారులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం**

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని... ఈ పుష్కరాలకు పక్క మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్ర భక్తులు కూడా వస్తారని, అందుచేత ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సరస్వతీ నదికి వచ్చే ఏడాది(2025లో) పుష్కరాలు రానున్న నేపథ్యంలో, పుష్కరాల నిర్వహణకు అధికారులు అంచనా నివేదికలు సిద్ధం చేయాలని ఆమె పేర్కొన్నారు. సరస్వతీ పుష్కరాల నిర్వహణపై దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్, సమాచార, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో మంత్రి కొండా సురేఖ శుక్రవారం తెలంగాణ సచివాలయంలోని తన పేషీలో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ఆలయ చరిత్ర ప్రకారం, 'గురు' (బృహస్పతి) 'మిథున' (మిథునం) రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు నిర్వహిస్తామని అధికారులు చెప్పగా, పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులను పలు వివరాలు ఆమె అధికారులను అడిగారు. గతంలో సరస్వతీ పుష్కరాలకు దాదాపు 30 వేల మంది భక్తులు పుష్కర స్నానం చేశారని... ఈసారి 50 వేల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నామని మంత్రికి వివరించారు. ఆ మేరకు ఏర్పాట్లను చేయాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వెల్లడించారు. అయితే, చిన్న పిల్లలు, స్త్రీలు, వృద్ధులు ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి సురేఖ ప్రత్యేకంగా అడిగారు. వారికి ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారని ప్రశ్నించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రస్తుతం ఉన్నవారితో పాటు పుష్కరాలు జరిగే కాలపరిమితికి స్పెషల్ గా కొంతమందిని నియమించాలని స్థానిక కలెక్టర్, ఈఓని ఆదేశించారు. గ్రామీణ మంచినీటి శాఖ ద్వారా పట్టణంలోని ప్రధాన కూడళ్లు, గోదావరి, దేవాలయ పరిసర ప్రాంతాల్లో సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. భక్తులు స్నానాల కోసం నల్లాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కాళేశ్వరంలో అంతర్గత రోడ్లు తాత్కాలిక రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. 12 రోజుల పాటు ప్రతి రోజూ ఒక్కో రకమైన సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రధాన రహదారికి మరమ్మతులు చేయాలని రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలను తొలగించాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక వైద్య కేంద్రాలు పెట్టాలని, అత్యవసర వైద్య సేవలకు మహాదేవ పూర్, కాటారంలలో ప్రత్యేక రూములు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు నిబద్ధతతో పనిచేసి 12 రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయవంతం చేయాలని అన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరంలో అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పనుల విషయంలో ఎటువంటి ఇబ్బందులున్నా తనను సంప్రదించాలని, భక్తులకు మాత్రం ఎటువంటి ఆటంకం కలగ వద్దని మంత్రి సురేఖ ప్రత్యేకంగా చెప్పారు. ఈ రివ్యూ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండి ప్రకాష్‌రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణా రావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, కన్సర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, కాళేశ్వరం ఆలయ ఈవో మారుతీ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ కమిషన్ సభ్యున్ని కలిసిన బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి

**తెలంగాణ ముచ్చట్లు:**

ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఎస్సీ కమిషన్ కార్యాలయంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాజేందర్ ను వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల్లో వివిధ వర్గాలచే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని కోరారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అట్టడుగు స్థాయిలో ఉన్న ఎస్సీ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా,విద్యాపరంగా ఎదిగే విధంగా ఇప్పుడు అవలంబిస్తున్న ఆర్థిక ప్రణాళికలను పరిశీలించి ఇంకా మెరుగుపరిచే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.





# పారదర్శకంగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **డిసెంబర్ 15, 16న రెండు సెషన్స్ లలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ**
- **పరీక్ష సమయం ముగిసే వరకు హాల్ విడిచి ఎవరూ బయటికి వెళ్ళవద్దు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలో పారదర్శకంగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 85 పరీక్ష కేంద్రాలు సిద్ధం చేశామని అన్నారు. పరీక్ష రోజు ఉదయం ఓఎంఆర్ షీట్, ప్రశ్నా పత్రాలు వచ్చిన తర్వాత వాటిని కెమెరా సమక్షంలో తెరవాలని, ఓఎంఆర్ షీట్, ప్రశ్నాపత్రాలు చెక్ చేసుకోవాలని అన్నారు. ప్రతి రూమ్ లో 24 మంది అభ్యర్థులు ఉంటారని, ప్రతి రూమ్ కు సంబంధించిన ఓఎంఆర్ షీట్లను ఆ రూమ్ లకు సకాలంలో అందజేయాలని, ప్రశ్నాపత్రాలను పరీక్ష హాల్లో మాత్రమే ఓపెన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రూప్ 2 పరీక్షల ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లు రిసివ్ చేసుకొని ప్రతి హాల్ కు అందించేందుకు ఫ్లోర్ ఇంచార్జి లను నియమించామని అన్నారు. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ తయారు చేసిందని, పరీక్షలకు అభ్యర్థి రాకపోయినా సంబంధిత అభ్యర్థి బెంచ్ పై ఓఎంఆర్ షీట్ పెట్టాలని అన్నారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాల ముందు ప్రశ్నాపత్రాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రతి అరగంటకు బెల్ మోగెలా చీఫ్ సూపరింటెండెంట్ చర్యలు తీసుకోవాలని అన్నారు.పరీక్ష హాల్ లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులు ప్రవేశించడానికి వీలు లేదని అన్నారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని , ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా సమయంలో ఎవరు బయటకి వెళ్లడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్న పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ ఇన్విజిలేటర్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల గేటు వద్ద ఒక గడియారం ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 830 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 130 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 930 గంటలకు, మధ్యాహ్నం 230 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చెక్ చేసేలా ప్రచారం చేయాలని, పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్ పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రీజినల్ కో ఆర్డినేటర్ లు డా. వి. చిన్నయ్య, డా. జి. రాజ్ కుమార్, డిఆర్వో రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, పరీక్షా సి.ఎస్. లు, అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి..

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి
- ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో నిబంధనలను పాటించాలి
- ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించిన సీఈఓ






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**


ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి దశలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ సవరణ జాబితా 2025 పై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఖమ్మం జిల్లాలో ఓటర్ సవరణ జాబితా 2025, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ జాబితా నమోదుపై జిల్లాలో చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను బాగు చేసేందుకు ఓటర్ సవరణ జాబితా ఒక మంచి అవకాశమని, ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహిస్తే ఓటర్ జాబితా సవరణ విజయవంతంగా పూర్తి చేయగలమని అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి స్పెషల్ క్యాంపెయిన్ వివరాలను ఆయన ఆరా తీశారు. ఓటర్ జాబితా నుంచి ఒక ఓటు తీసే సమయంలో ఎందుకు తీసేస్తున్నామో స్పష్టమైన సమాచారం, కారణాలు మనకు ఉండాలని అన్నారు.

డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేసిన తర్వాత నూతనంగా ఎంతమంది ఓటర్లు నమోదు అవుతున్నారు వంటి వివరాలను తెలుసుకున్నారు. ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్ పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి, ఎక్కడైనా నూతనంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందా, పేర్లు మార్చాల్సిన పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంప్రదించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఒకటే అడ్రెస్ లో వంద మంది ఓటర్లు ఉండటం వంటి కేసులను నిశితంగా పరిశీలించాలని అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కి సంబంధించి వచ్చిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరం నిబంధన ప్రకారం పరిష్కరించి ఓటర్ జాబితా పక్కాగా తయారు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 12 లక్షల 27 వేల 230 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి 693, మహిళలు పురుషుల నిష్పత్తి 1075 గా ఉందని, జిల్లాలో నూతనంగా ఐదు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 287 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, నవంబర్ లో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై వచ్చిన 21 వేల 277 దరఖాస్తులలో ఇప్పటివరకు 18 వేల 97 పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా నవంబర్ 23న ప్రకటించామని, జిల్లాలో ఇప్పటివరకు 4605 నూతన ఓటర్ల నమోదు దరఖాస్తులు వచ్చాయని , వీటిలో 3899 ఆమోదించి, 542 తిరస్కరించామని, 163 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిష్కరించి డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పు జరిగింది.. పోలీసులు, చట్టం చూసుకుంటుంది: భువనగిరి ఎంపీ

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

అల్లు అర్జున్ అరెస్టుపై భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి స్పందించారు. తెలంగాణలో ఒకలా, కర్ణాటక, మహారాష్ట్రల్లో ఒకలా శాంతి భద్రతలు ఉండవన్నారు. ప్రతిదీ రాజకీయం చేయడం సరికాదన్నారు. “ఈ రోజు అల్లు అర్జున్ అరెస్ట్‌పై దేశవ్యాప్తంగా చర్చ నడిచింది. ఒక వీఐపీ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే.. ఒక కుటుంబం అనాథ అయింది. ఆ కుటుంబం గురించి ఎవరూ ఆలోచించట్లేదు. కేవలం రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. భారాస, భాజపా నేతలు ఇదే పనిగా పెట్టుకున్నారు. గతంలో ఇలాంటి



సంఘటనలు జరగలేదా?వీఐపీల మీద కేసులు కాలేదా? తప్పు జరిగింది.. పోలీసులు, చట్టం చూసుకుంటుంది. వీఐపీలకు ఇంకా ఎక్కువ బాధ్యత ఉండాలి. కనీసం ఈ సంఘటనతోనైనా వీఐపీలు జాగ్రత్తగా ఉండాలని భావిస్తారు” అని చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు.

# కన్నడ నటులు దర్శన్, పవిత్ర గౌడ్‌లకు బెయిల్..

**తెలంగాణ ముచ్చట్లు, డెస్క్:**

కన్నడ నటుడు దర్శన్ మొత్తానికి జైలు నుంచి బయటపడ్డారు. ఇంతకు ముందే ఇతనికి ఆరోగ్య సమస్యల కారణంగా కోర్టు ఆరు వారాల మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఇప్పుడు దానిని మరింత పొడిగిస్తూ కర్ణాటక హైకోర్టు పూర్తి బెయిను మంజూరు చేసింది. దర్శన్‌తో పాటూ అతని ప్రియురాలు పవిత్ర గౌడ మరో ఐదుగురు నిందితులు మరో ఐదుగురు నిందితులు నాగరాజు, అనుకుమార్, లక్ష్మణ్, జగదీష్ అలియాస్ జగ్గా, ఆర్ ప్రదూష్ రావులకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.అయితే కర్ణాటక హైకోర్టు నిందితులందరికీ షరుతులతో కూడిన బెయిల్‌ను మంజురు చేసింది. నిందితులు కోర్టు అధికార పరిధిని విడిచిపెట్టలేదరని, సాక్ష్యుల్ని సంప్రదించొద్దని, వారిని భయపెట్టొద్దని ఆదేశించింది.

తన ఫ్యాన్ రేణుకాస్వామిని హత్య చేసిన కేసులో దర్శన్, పవిత్ర గౌడ సహా మరో 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. దర్శన్‌తో సన్నిహితం



గా ఉంటున్న కారణంగా రేణుకాస్వామి పవిత్ర గౌడకు అసభ్యకరమైన మెసేజులు పంపించడంతో..వద్దని ఎంత చెప్పినా వినకపోవడంతో నటుడు దర్శన్ అతనిని హత్య చేయించాడు. చిత్రదుర్గ నుంచి రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి, దర్శన్ అనుచరులు బెంగళూర్ తీసుకువచ్చారు. బెంగళూర్‌లోని కామాక్షి పాళ్య ప్రాంతంలోని షెడ్‌లో బంధించి దారుణంగా దాడి చేయడంతో అతను మరణించాడు.

# మిస్టరీ విడిన వృద్ధ దంపతుల హత్య కేసు..

- 8 మంది నిందితుల రిమాండ్.
- 8 తులాల బంగారం రికవరి.
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన సిపి సునీల్ దత్...



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

గత నెలలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసును చేదించామని 8 మంది నిందితులను రిమాండ్ చేసి 8 తులాల బంగారాన్ని రికవరి చేసినట్లు ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పేర్కొన్నారు..శుక్రవారం ఖమ్మం పోలిస్ కమిషనరేట్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిపి సునిల్ దత్ వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా తమ పోలీసు అధికారులను పోలీసులను అభినందిస్తున్నట్లు తెలిపారు..ది.12.12.2024 న సుమారు రాత్రి 08.30 గంటల సమయంలో నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి చెక్ పోస్ట్ రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో కూసుమంచి సిఐ సంజీవరావు ఆధ్వర్యంలో చేపట్టిన వాహనాల తనిఖీలో అనుమానాస్పదంగా పట్టుబడిన షేక్ అబిద్ @ అబిన్అలీ @ సొహైల్ @ ఆరిఫ్ ని విచారించగా ఇటీవల నేలకొండపల్లి లో జరిగినహత్య, దోపిడీ కేసులో ప్రధాన నిందుతుడిగా గుర్తించి అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు. ప్రధాన నిందుతుడు అబిద్ @ అబిలీ @ సొహైల్ @ ఆరిఫ్ తండ్రి షేక్ కలాం, వయస్సు 36 సం.లు, వృత్తి: వ్యవసాయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, మొగులూరు గ్రామం.

2011 వ సంవత్సరంలో ఒకరిని హత్యచేసిన విషయంలో కంచికచర్ల పోలీస్ స్టేషన్లో కేసు అయింది. ఆ కేసులో రిమాండ్ కు వెళ్లి వచ్చాడు. 2014 లో ఆ హత్య కేసులో జీవితఖైదు శిక్ష పడగా.. రాజమండ్రి జైలుకు వెళ్ళాడు. ఆ తర్వాత 2020 లో జైలులో వుండగా పెరోల్ పై బయటకి వచ్చి, తిరిగి జైల్ కు వెల్లకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. తరువాత కోదాడ కు వచ్చి, అక్కడి వారందరికీ తన అసలు పేరు చెపితే తన గురించి తెలిసే అవకాశం ఉంటుందని తన పేరు మార్చి సోహెల్ అని చెప్పాడు. ఆ తర్వాత కోదాడలో షేక్ హుస్సేన్బీ అను ఆమె ఇంటి ఎదురుగా రూమ్ అద్దెకి తీసుకుని 4 నెలలు వున్నాను. అప్పుడు నాకు హుస్సేన్ని పరిచయం అయి, తనకు భర్త లేనందున తనతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఆదే విదంగా థక్షీర టి స్టాల్లో టి త్రాగుతూ వున్నప్పుడు అక్కడికి వచ్చే చిట్టిపోలు సురేష్ (హెూమోసెక్సువల్/గే) ఏదో ఒక విధంగా పనికి వస్తాడని అనుకోని అతనితో శారీరకంగా కలిసేవాడు. నిందుతుడికి దూరపు బందువు అయిన ఫరీద్ అహ్మద్ (ఖమ్మం) వద్దకు అప్పుడప్పుడు అతని దగ్గరకి వెళ్తు వుండేవాడు.హత్యకేసులో జైల్ నుండి పేరోలు మీద వచ్చి తిరిగి జైలుకు వెళ్ళకుండా తప్పించుకుంటున్న విషయం ఎవరికి చెప్పవద్దని, నా అసలు పేరు కూడా ఎవరికి చెప్పవద్దని ఫరీద్ కు చెప్పాడు. ఆ క్రమంలో ఫరీద్ స్నేహితుడైన అనుమొల అనిల్ పరిచయం అయ్యారు. ఒక రోజు సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర గొడుగు పెట్టుకుని సీమ్ కార్డ్స్ అమ్ముకుంటున్న మణికంఠ అనే వ్యక్తి వద్దకు వచ్చి నేరాలు చేస్తే పోలీసులకు దొరకాకకుండా, ఐడి ప్రూఫ్ లేకుండా ఒక్కొక్క సిమ్ కు ₹1000/లు డబ్బులు చెల్లించి వేరే వారి పేర్ల మీద విడతలు వారిగా మొత్తం సుమారు 10 సిమ్ కార్డులు తీసుకున్నాడు. తర్వాత ఖమ్మం లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద హెూండా షైన్ మోటార్ సైకిల్ ఒకటి రూ.10,000/లు పెట్టి కొనుగోలు చేసి, దాని నెంబర్ ప్లేట్ రోడ్డు పై కనిపించిన మరో ఒక హెూండా షైన్ బండి నెంబర్ టీఎస్ 04 ఈ ఆర్ 8947 ను వేయించి, తిరుగుతున్నాడు. ఒక రోజు హుస్సేన్బీ అనే మహిళ నెలకొండపల్లి మండలం, బుద్ధారంలో న తన స్నేహితురాలు అయిన జమాల్బీ తన మేనకోడలు షాబీనాను నిందుతుడికి పరిచయం చేసింది. ఆ తర్వాత నుండి షబీనాతో నా పరిచయం శారీరక సంబధంగా మారి కొనసాగింది. ఆక్రమంలో జల్సాలు చేయడానికి డబ్బులేక బాగా ఇబ్బంది అయి ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఎవరింట్లోనైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకొని, డబ్బున్న వారి ఇల్లు గురించి ఆచూకీ తీస్తుండగా ఒకరోజు నేను బుద్ధరంలోని జమాల్బీ దగ్గరకు వెళ్ళి ఆమెతో ఈవిషయం చెప్పగా ఆమె నేలకొండపల్లి లోని పిడిఎస్ బియ్యం వ్యాపారం చేసిన వెంకటరమణ అనునతడు డబ్బు బాగా సంపాదించినాడని, ఆ ఇంట్లో యజమానులు ఇద్దరు పెద్దవయసు వారేవుంటారని, వారు వారి ఇంట్లో పోర్షన్ కిరాయికి ఇస్తారని చెప్పింది.. అబీద్, సురేష్, షేక్షబీన, షేకుస్సైన్బీ, జమాల్బీ అందరూ కలిసి జమాల్బీ ఇంట్లో కూర్చొని వెంకటరమణ ఇంట్లో దొంగతనం చేద్దామని నిర్ణయించుకున్నారు. పథకంలో ప్రకారం వారింట్లో కిరాయికి దిగి, వారిని నమ్మించి, వారితో మంచిగా వుంటూ ఆ ఇంట్లో దోపిడి చేయాలని అనుకున్నారు. ప్లాన్లో భాగంగా నేరం గురించి పోలీసులకు తెలియకుండా వుండుట కు మణికంఠ దగ్గర మరొక 5 సిమ్ కార్డులను తీసుకున్నారు. 2024 జులై నెలలో జమాల్ బి అనే మహిళ అబిద్, సురేష్ లకు నెలకొండపల్లి లోని వెంకటరమణ ఇంటిని చూపించింది. అబీద్ ఎప్పుడైనా ఖమ్మం వెళ్ళినప్పుడు వుండటానికి ఖమ్మంలోని బోగంకుంట బజార్లో ఒక రూమ్ కిరాయికి తీసుకున్నాడు. పథకంలో భాగంగా మొదటగా ఒక రోజు మధ్యాహ్నం సమయంలో సురేష్ను అబీద్ తన బైక్‌పై నెలకొండపల్లి తీసుకుని వెళ్ళి అతనిని వెంకటరమణ ఇంటికి పంపించాడు. తన పేరు శ్రీనివాస్రావు, ఉపాధ్యాయుడు. భద్రాచలంఅని, నీకు 1 నెల పాప ఉన్నదని, ఆ పాపకు మూడు నెలలు నిండిన తర్వాత నీ భార్యపిల్లలతో ఇక్కడికి వస్తానని, అప్పటి వరకు నేను ఈఇంట్లో అద్దెకు వుంటానని చెప్పి నమ్మించమని చెప్పి అబీద్రూ. 5,000/ ఇచ్చిపంపించాడు.తర్వాత అబిద్ మరియు సురేష్ వెంకటరమణ ఇంట్లోకి వెళ్ళే ప్రయత్నం చేయగా వాళ్ళు మగవారు అయినందున వారు లోపలికి రనీయవ్వలేదు అందుకు అబిద్ ఇది ఆడవరితో చేయించాలి అని నిర్ణయించుకొని షబానా మరియు హుస్సైన్ బీ లకు పథకం చెప్పి షబానాను నవంబర్ రెండవ వారములో పంపించి రూమ్ కిరాయికి తీసుకొని వారితో మంచిగా ఉండమని చెప్పగా షబానా వచ్చి అద్దెకు తీసుకొని వారితో చనువుగా మాటలు కలిపింది. అనుకున్న పథకం ప్రకారం అబిద్ ముందుగా షబానా, హుస్సైన్ బీలను 25.11.2024 రోజు రాత్రి పంపగా వారిద్దరూ వచ్చి రూమ్ లో ఉండగా, అదేరోజు రాత్రి అబిద్, సురేష్ లు మోటార్ సైకిల్ పై నేలకొండపల్లి చేరుకున్నారు, వారి పథకం ప్రకారం ఎవరు లేని సమయం చూసి సురేష్, అబిద్ రూమ్ లోకి ప్రవేశించారు, కానీ ఆ రోజు కుదరక పోవడం వల్ల 26.11.2024 సురేష్ అబిద్ రూమ్ లోనే ఉండి రాత్రి సమయములో సభానా, హుస్సైన్ బీ లు కృష్ణ కుమారి తో టీవీ చూస్తూ మాటల్లో పెటగా అక్కడే ఉన్న సురేష్ అబిద్ లు ఒక్కసారిగా ఇంట్లోకి వెళ్ళి వెనుక నుండి సురేష్ అబిద్ లు ఒక్కసారిగా ఇంట్లోకి వెళ్ళి వెనుక నుండి కృష్ణ కుమారి నోరు మూసి సోఫాలో పడవేసి గొంతు పిసికి చంపివేసి ఆమె వంటి పైన గల బంగారం దోచుకొని ఇంట్లో ఉన్న బంగారం కూడా తీసుకొని, తరవాత పక్క రూమ్ లో కూడా బంగారంకోసం వెతుకుతుండగా వెంకటరమణ లేచి వీరిని చూడగా అతన్ని కూడా ముక్కు మూసి గొంతు పీసీకి చంపివేసినారు, తర్వాత బంగారం, ఫోన్ తీసుకొని పారిపోయినారు. హంతకులను చాలా చక్కగా పట్టుకున్న పోలీసు వారిని కమిషనర్ అభినందించారు.



# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**జగిత్యాల తెలంగాణ ముచ్చట్లు**

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల, బిల్లు వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని జిల్లా విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ. 10,000, లు ఇవ్వాలని డిమాండ్ చేస్తు డిసెంబర్ 16, 17, తేదీల్లో మధ్యాహ్న భోజన కార్మికులు వంట బంద్ పెట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నామని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు జిల్లా విద్యాధికారికి ఇచ్చిన వినతి పత్రం లో తెలిపారు. ఈ సంద ర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చే గౌరవ వేతనం,విద్యార్థులకిచ్చే మెనూ ఛార్జీలు పెండింగ్ లో ఉన్నాయి. నెలల తరబడి బిల్లులు రాక పోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారు. దీంతో కార్మికులు అప్పుల పాలౌతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గతంలో చేసిన వాటికే బిల్లులు రాలేదు. పైగా రాగి జావ పోయాలి. బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా ? కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరుతు న్నాము. పెరిగిన వేతనం కొన్ని జిల్లాల్లో కొన్ని మండలాల్లో మాత్రమే ఇచ్చారు. అది కూడా నెల నెలా సక్రమంగా ఇవ్వడం లేదు. ఒక పక్క ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలకిచ్చే మెనూ ఛార్జీలు పెంచడం లేదు. కార్మికుల జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయి. కార్మికులకు ఇచ్చే జీతమే తక్కువ అది కూడా రాకపోవడం తో కార్మికులు ఇబ్బందు లు పడుతున్నారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదు. మెనూ చార్జీలు పెంచాలని, కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తి గత ఖాతాల్లోనే వేయాలి. వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలని, రాగి జావ పోయాలని ఒత్తిడి చేస్తున్నారు. గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ 2 గుడ్ల కు సరిపోదు. 3 గుడ్లు ఎలా పెట్టాలి. గుడ్లకు అదనం బడ్జెట్ కేటాయించాలి లేదా అంగన్వాడీ సెంటర్ల కు సప్లయ్ చేసినట్లుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా సప్లయ్ చేయాలి. రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలి. కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలి. రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ.500/లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ ను ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నాము. కావున తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.10,000 లు వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16, 17 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నా మన్నారు. పెండింగ్ లో ఉన్న గుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి. లేని ఎడల డిశెంబర్ 1 నుండి పిల్లలకు గుడ్లు పెట్టడం బంద్ పెడతాం. పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలికిచ్చే మెనూ చార్జీలు పెంచాలి.పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10,000 ల వేతనం అమలు చేయాలి. ప్రతి స్కూల్ కు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి. అవసరమైన గ్యాస్ ను సరఫరా చెయ్యాలి. గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి. కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలి. సామాజిక భద్రత కల్పించాలి. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు. ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలి. పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్ మెంట్ సిస్టమ్ (పిఎఫ్ఎంఎస్) ద్వారా బిల్లులు, జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు. జిల్లా నాయకులు ఇందూరి సులోచన, వెంకటాచారి, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు వారానికి 4 రోజులే పని.. ప్రభుత్వం సంచలన నిర్ణయం


**తెలంగాణ ముచ్చట్లు, డెస్క్:**

జపాన్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు వారానికి నాలుగు రోజులు మాత్రమే పని ఉండేలా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అయితే జపాన్ వాసులు పని బిజీలో పడి.. పెళ్లి, భార్య, పిల్లలు, కుటుంబం సహా బంధాలకు దూరంగా ఉంటున్నారు.దీంతో గత కొన్నేళ్లుగా అక్కడ జననాల రేటు దారుణంగా పడిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే.. వృద్ధుల జనాభా పెరిగిపోయి.. యువ జనాభా తగ్గిపోతుందని ఎన్నో నివేదికలు బయటకొచ్చిన వేళ.. జపాన్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

ఈ క్రమంలోనే ఉద్యోగులు వారానికి 4 రోజులు మాత్రమే పని చేసి.. మిగిలిన 3 రోజులు కుటుంబంతో గడపాలని తెలిపింది. రోజురోజుకు సంతానోత్పత్తి రేటు తగ్గిపోతుండటం ఆ దేశంలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్న వేళ.. జపాన్ ప్రభుత్వం ముందే మేల్కొని చర్యలు మొదలు పెట్టింది. అయితే వృత్తిపరమైన ఒత్తిడి కారణంగానే పెళ్లి, పిల్లలపై జపాన్ వాసులు ఆసక్తి చూపడం లేదనే వార్తలు వస్తున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది.దేశంలో తగ్గిపోతున్న జననాల రేటుకు అడ్డుకట్ట వేసి.. సంతానోత్పత్తిని పెంచేందుకు జపాన్ కీలక చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే ఉద్యోగులకు వారానికి 4 రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని అనుకుంటుంది. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జపాన్ రాజధాని టోక్యోలో ఈ విధానాన్ని తీసుకురావాలని అనుకుంటుంది. దీని వల్ల ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించడంతో పాటు తగ్గుతున్న జననాల రేటుకు పరిష్కారం చూపినట్లు అవుతుందని జపాన్ ప్రభుత్వం అనుకుంటుంది.

మరోవైపు యువతకు పెళ్లిళ్లు చేయడానికి, వారి కుటుంబాలను ఏర్పరిచేందుకు కూడా జపాన్ సర్కార్ ప్రయత్నాలు మొదలు పెట్టింది.ఇక జపాన్‌లో సంతానోత్పత్తి రేటు 1.2 కి తగ్గడంతో గత సంవత్సరం ఆ దేశంలో 7.27 లక్షల మంది పిల్లలు మాత్రమే జన్మించినట్లు జపాన్ ఆరోగ్య, కార్మిక, సంక్షేమ మంత్రిత్వ శాఖ గణాంకాలు విడుదల చేసింది. జనాభా స్థిరంగా కొనసాగాలంటే సంతానోత్పత్తి రేటు 2.1 ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది.

భవిష్యత్‌లో కూడా సంతానోత్పత్తి రేటు ఇలాగే క్షీణిస్తే 2008లో ఉన్న 12.8 కోట్ల జనాభా కాస్తా.. 2060 నాటికి 8.67 కోట్లకు తగ్గిపోతుందని జపాన్ ప్రభుత్వం అంచనా వేస్తుంది. జపాన్ మాత్రమే కాకుండా చైనా, దక్షిణ కొరియా దేశాలు ప్రస్తుతం తక్కువ సంతానోత్పత్తి సమస్యలతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఈ దేశాల్లోని ప్రజలు పనిలో పడి.. పెళ్లిళ్లు చేసుకోవడం, పిల్లల్ని కనడంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. దీంతో ఇటీవలి కాలంలో జననాల రేటు మరీ తక్కువగా నమోదవుతుండటం ఆ దేశాలను తీవ్ర ఆందోళనకు గురయ్యేలా చేస్తుంది. ఇక జపాన్‌లో సంతానోత్పత్తి రేటు చాలా ఏళ్ల తర్వాత ఈ ఏడాది జూన్ నెలలో రికార్డు స్థాయిలో తగ్గిపోవడంతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఈ క్రమంలోనే కరోషి కారణంగానే జపాన్‌లో తక్కువ జననాలు నమోదవుతున్నాయని అక్కడి ప్రభుత్వం చెబుతోంది. కరోషి అంటే వృత్తిపరమైన ఒత్తిడి, వైకల్యం లేదా పని కారణంగా ప్రాణాలు కోల్పోవడం అని జపనీస్ లాంగ్వేజ్ లో అర్థం.




# నార్వేలో 'మాస్ జాతర'

రవితేజ కథానాయకుడిగా భాను భోగవరపు తెరకెక్కిస్తున్న చిత్రం 'మాస్ జాతర'. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నార్వేలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకుందని సమాచారం. ప్రస్తుతం అక్కడి మంచు ప్రదేశాల్లో కీలక సన్నివేశాలతో పాటు ఓ పాటను చిత్రీకరించనున్నట్లు తెలిసింది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో రవితేజ  ఆర్పీఎఫ్ అధికారిగా సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఇది ఆయనకు 75వ సినిమా. వచ్చే  ఏడాది మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. రీసెంటుగా రవితేజ చేతికి సర్జరీ జరిగింది. దీంతో కొన్ని రోజులు రెస్ట్ తీసుకున్న ఆయన, ఇప్పుడు తిరిగి మాస్ జాతర షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. యూరప్‌లోని నార్వే ప్రాంతంలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. మంచులో ఈ చిత్రానికి సంబంధించిన సీన్లను చిత్రీకరిస్తున్నారు. ఇక పై ఎలాంటి బ్రేక్ లేకుండా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేయాలని రవితేజ ఫిక్స్ అయ్యాడట.

## నటిగా రాణిస్తున్నందుకు

# గర్విస్తున్నా!

హాలీవుడ్ చిత్రాలతో తీరిక లేకుండా గడుపుతున్న అందాల తార ప్రియాంక చోప్రా.. మళ్లీ ఎప్పుడెప్పుడు బాలీవుడ్ తెరపై సందడి చేస్తుందా అని ఎదురుచూస్తున్నారు అభిమానులు. ఇప్పుడు వారందరికీ ఓ తీపి కబురు వినిపించింది ప్రియాంక. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. వచ్చే ఏడాది ఒక హిందీ చిత్రాన్ని ప్రకటించబోతున్నట్లు తెలిపింది. "భారతీయ సినిమాలు ఎప్పుడూ నా హృదయానికి దగ్గరగానే ఉంటాయి. అందుకే నా అభిమానులతో పాటు నాకు కూడా బాలీవుడ్‌లోకి తిరిగి రావాలని ఆసక్తిగా ఉంది. ప్రస్తుతం ఒక హిందీ సినిమాకు సంతకం చేసే పనిలోనే ఉన్నా. ఈ ప్రాజెక్టు కోసం ప్రేక్షకులందరూ ఎక్కువ రోజులు వేచి ఉండాల్సిన అవసరం లేదు. మీ అందరి అంచనాలను మించేలా ఉంటుందీ చిత్రం. వచ్చే ఏడాది పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటిస్తా" అని అంది. తన సినీప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ.. "18పళ్లకే నేను సినీ పరిశ్రమలో అడుగుపెట్టా. అప్పటి నుంచి ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. నటిగా రాణిస్తున్నందుకు గర్వపడుతున్నా. ఇన్నేళ్ల నా ప్రయాణంలో ఎన్నో అనుభవాలను, జ్ఞాపకాలను పోగుచేసుకున్నాన"ని చెప్పుకొచ్చింది.



sports స్పోర్ట్స్



# గుకేశ్‌కు తమిళనాడు సీఎం రూ. 5 కోట్ల నజరానా

చిన్న వయసులోనే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారత ఆటగాడు డి గుకేశ్‌పై  సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ క్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ భారీ నజరానా ప్రకటించారు. వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో డిగ్ లిరెన్‌పై గుకేశ్ అద్భుత విజయం సాధించడంపై స్టాలిన్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 కోట్ల ప్రైజ్‌మనీని అందిస్తున్నట్లు వెల్లడించారు."గుకేశ్ సాధించిన అద్భుత విజయాన్ని మనం గౌరవించాలి. అతి పిన్న వయస్కుడైన ఛాంపియన్‌గా నిలిచాడు. ఈ సంతోషంలో అతడికి రూ.5 కోట్ల ప్రైజ్ మనీని ప్రకటిస్తున్నా. జాతి గర్వపడేలా చేసిన అతడికి నా ప్రత్యేక అభినందనలు. మున్ముందూ మరిన్ని ఘనతలు సాధించాలని కోరుకుంటున్నా. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిస్తున్నా" అని స్టాలిన్ పోస్టు చేశారు.గుకేశ్ నికర విలువ మూడింతలుప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు ట్రోఫీతో పాటు రూ.11.45 కోట్ల నగదు బహుమతి దక్కింది. దీంతో అతడి నికర విలువ రూ.8.26 కోట్ల నుంచి రూ. 21 కోట్లకు పెరిగింది. చెస్ ద్వారా అతడి ఆదాయం దాదాపు మూడు రెట్లు పెరిగినట్లైందని ఔట్‌లుక్ పేర్కొంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచిన లిరెన్ రూ.9.75 కోట్లు గెలుచుకున్నాడు. ఈ ఛాంపియన్‌షిప్ మొత్తం ప్రైజ్‌మనీ రూ.21.17 కోట్లు. ఒక గేమ్ గెలిచిన ప్లేయర్‌కి రూ.1.69 కోట్లు లభిస్తాయి. మూడు గేమ్‌లు నెగ్గిన గుకేశ్‌కు రూ.5.07 కోట్లు.. రెండు గెలిచిన లిరెన్‌కు రూ.3.38 కోట్లు దక్కాయి. మిగిలిన ప్రైజ్‌మనీని సమానంగా పంచారు.



# రహానె మెరుపులు

అజింక్య రహానె (98; 56 బంతుల్లో 11×4, 5×6) మెరుపులతో సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్లో ముంబయి ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం సెమీఫైనల్లో 6 వికెట్ల తేడాతో బరోడాను ఓడించింది. మొదట బరోడా 7 వికెట్లకు 158 పరుగులు చేసింది. శివాలిక్ శర్మ (36), శాశ్వత్ రావత్ (33), కెప్టెన్ కృనాల్ పాండ్య (30) మాత్రమే రాణించారు. హార్దిక్ పాండ్య (5) విఫలమయ్యాడు. ముంబయి బౌలర్లలో సుయాశ్ (2/11) సత్తా చాటాడు. ఛేదనలో ముంబయి 17.2 ఓవర్లలో 4 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. పృథ్వీషా (8) వికెట్ త్వరగా కోల్పోయినా.. రహానె అదరగొట్టాడు. మెరుపు షాట్లతో స్కోరు పరుగులెత్తించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (46; 30 బంతుల్లో 4×4, 3×6)తో కలిసి జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు 78 పరుగులు జత చేసింది. ఆదివారం జరిగే తుదిపోరులో మధ్యప్రదేశ్‌తో ముంబయి అమీతుమీ తేల్చుకోనుంది. మరో సెమీస్‌లో మధ్యప్రదేశ్ 7 వికెట్ల తేడాతో దిల్లీని ఓడించింది. మొదట దిల్లీ 5 వికెట్లకు 146 పరుగులు చేసింది. అనుజ్ రావత్ (33 నాటౌట్) టాప్ స్కోరర్. వెంకటేశ్ అయ్యర్ (2/12) రాణించాడు.  కెప్టెన్ రజత్ పటీదార్ (66 నాటౌట్; 29 బంతుల్లో 4×4, 6×6) మెరుపులతో లక్ష్యాన్ని మధ్యప్రదేశ్ 15.4 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి అందుకుంది. హర్‌ప్రీత్ సింగ్ (46 నాటౌట్), హర్ష్ గవ్లీ (30) కూడా రాణించారు.


Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in